## మహాకాలుని ప్రేరణ - అతి ముఖ్య సూచన

క్రాంతి ధర్మీ సాహిత్యము అనే పేరుతో ప్రసిద్ధి గాంచిన ఈ పుస్తకమాల క్రాంతిదర్శీ ప్రజ్ఞాపురుషుడు పండిత శ్రీరామశర్మఆచార్య గారిద్వారా 1989 నుండి1990 మధ్య కాలములో తమ మహాప్రయాణమునకు ఒక సంవత్సరము ముందు ఒక ప్రవాహముగా సృజించబడినవి. ఇరవై చిన్న చిన్న పుస్తకములుగా వున్న ఈ సాహిత్యము గురించి మన ఆరాధ్య పరమపూజ్య గురుదేవులు (పండిత శ్రీరామశర్మఆచార్యగారు) ఇలా వివరించారు - " ఇవి నా విచారక్రాంతి యొక్క బీజములు. ఇవి కొద్దిగా అయినా సరే విస్తరింపబడితే మనుష్యులును కుదిపివేస్తాయి. సంపూర్ణ విశ్వము యొక్క పటము (MAP) నే మార్చివేస్తాయి". నిజానికి ఈ పుస్తకములలో కేవలము ఆలోచనలే కాదు ఒక మహాక్రాంతి యొక్క జ్వాల లేక మంట వున్నది. యుగపరివర్తన దిశ నిర్ధారింపబడింది.

యుగఋషి తమ జీవితమంతా, జీవించే కళ నుండి నిగూఢ ఆధ్యాత్మిక విషయములు మరియు సమాజనిర్మాణము నుండి వైజ్ఞానిక-ఆధ్యాత్మిక ప్రధానమైన సమగ్ర సాహిత్యము ఏదయితే రాస్తూ వచ్చారో దానిని మొత్తము త్రాసులో ఒక్ తక్కెడలో పెట్టి రెండవ వైపు సూత్రప్రాయముగా వ్రాయబడిన ఈ పుస్తకములను పెడితే వీని బరువే ఎక్కువ. ఈ అమూల్య సాహిత్యాన్ని ఎవరైనా లాభమువద్దు, నష్టమువద్దు (NO PROFIT-NO LOSS) పద్ధతిన అచ్చుగుద్ది వ్యక్తివ్యక్తికీ అందచేయమనే నిర్దేశము గాయత్రీపరివార్ యొక్క అధిష్టాత పరమపూజ్య గురుదేవులు స్వయముగా ఇచ్చారు. వీటిని ఎవరైనా ప్రచురణ చేయవచ్చు, ఎవరికైనా పంచవచ్చు. వీటిని ఎంత ఎక్కువమంది వ్యక్తులకు ఏ పాఠకుడు, పరిజనుడు అందచేయగలడో అతను అంత ఎక్కువ పుణ్యాన్ని పొందగలడు.

*Global Head Quarters :* **GAYATRI TEERTH**
*Shanntikunj, Haridwar, Pin- 249411*
*Phones: (01334)2460866, 2461955, 2460309*
*Phones: (01334) 2460866 E-mail : shail@del2vsnl.net.in*
*website : www.gayatripariwar.org, www.awgp.org*

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 7

# జీవన సాధన యొక్క బంగారు సూత్రములు


హిందీ మూలరచన :

వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ఠ

**పండిత శ్రీరామశర్మఆచార్య**

అనువాదము :

**పూటుకూరి సత్యనారాయణ గుప్త**



ప్రకాశకులు

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్,

హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888

E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

విషయసూచిక


1. బాగుపడి, సావధానంగా ఉంటే పని జరుగుతుంది 1

2. ధర్మధారణ యొక్క వ్యవహారికత 15

3. కర్మకాండలు భావ సంవేదనలతో కలవాలి 32


మనుషి దురదృష్టవంతుడిగా మరియు అసంపూర్ణుడుగా తయారుచెయ్యబడలేదు. అతనిలో అన్ని సామర్థ్యములు బీజరూపంలో విద్యమానమైవున్నాయి; వాటి ఆధారంగా అభీష్ట భౌతిక మరియు ఆత్మిక సఫలతలు సమృద్ధిగా పొందవచ్చు, ఆవశ్యకత ఏమిటంటే వాటినిగురించి తెలుసుకొనుట మరియు ఉపయోగించుకొనుట.

# సార సంక్షేపము


మానవ జీవితము స్వయముగా సుసంస్కృతమై ఇతరులనుకూడా సమున్నతము చేయుట అనే రెండు ప్రయోజనాల కొరకు స్రష్ట ద్వారా ఇవ్వబడిన బహుమూల్య వరము. మనిషి తన స్వహస్తాలతోనే తన స్థాయికి తగిన ప్రపంచాన్ని నిర్మించుకుంటాడు. వ్యక్తి తన భాగ్యానికి తానే నిర్మాత. వేదాంత దర్శనము కూడా పరిష్కృతమైన జీవాత్మకి పరబ్రహ్మలోని శక్తి లభిస్తుంది అని తెలుపుతోంది.

దారి తప్పకుండా సురదుర్లభమైన మానవ జీవితాన్ని సదుపయోగం చేసుకుని ఉచ్చస్తరీయ ఉపలబ్ధులు చేజిక్కించుకోవాలంటే నిత్య జీవితవ్యవహారములో ధర్మ-ధారణ మరియు సేవ - సాధన యొక్క కొన్ని నియమాలు దింపుకోవాలి. వీటినే నేటి యుగపు పంచశీలములు అని చెప్పారు. ఇదేవిధంగా మానసికక్షేత్రం యొక్క సాధన మరియు వర్చస్సుల ఉపలబ్ధి కొరకు ఉచ్చమానసికత యొక్క నాలుగు సూత్రములు - ఇంగితజ్ఞానం (సమఝుదారీ), నిజాయితి (ఇమాన్‌దారీ), బాధ్యత (జిమ్మేదారీ), సాహసం (బహాదురీ) లకు జీవిత ంలో స్థానమివ్వాలి.

పంచశీలములు మరియు ఈ నాలుగు వర్చస్సులు నేటి యుగధర్మపు నవరత్నాలు. వీటిని ఆచరించినవారు నిశ్చయంగా నవ

యుగమునకు అనురూపంగా తమని తాము మలుచుకోగలరు. జీవనసాధన యొక్క ఈ సునిశ్చిత సూత్రములతో పాటు ఉపాసన, సాధన, ఆరాధనలను, ధ్యాన, ధారణా స్వరూపాన్ని అవగాహన చేసుకుని వ్యక్తిత్వమును ఎంతగా వికసింపజేసుకోవచ్చు అంటే తమనే కాక అనేక మందిని కూడా వికాసోన్ముఖులుగా చేయవచ్చు. ఇదే నేటి మహాకాలుని సవాల్. దివ్యసత్తా యొక్క భావపూర్ణ ఆహ్వానము.


**యుగశక్తి గాయత్రి**

**వ్యక్తిత్వ నిర్మాణ మాసపత్రిక**

సం॥ చందా : రూ. 90/-లు 3 సం॥లకు : రూ 250/-లు
10సం॥లకు : రూ. 750/-లు ఆజీవన చందా: రూ. 1800/-లు

పూర్తి వివరములకు

**గాయత్రి మాత మందిరము మరియు ధ్యానకేంద్రము**

**అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.**

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com




## 1. బాగుపడి, సావధానంగా ఉంటే పని జరుగుతుంది

ప్రకృతి చీకూచింతలు లేని పిల్లల వలె ప్రకృతి నిరంతరం తన ఆటలలో లగ్నమై ఉంటుంది. పంచతత్వములతో నిండిన ఇసుక, ఊళ్ళను ప్రోగుచేయుట, అలంకరించుట, పెంచుట, తగ్గించుట, పాడుచేయుట, ఇవే ఆమె క్రియాకలాపముల కేంద్రబిందువులు. గారడీవాని తమాషా చూస్తూ తమ తెలివిని ఉపయోగించుకోని రసిక దర్శకుల వలె ప్రజలు ఆ కుతూహలమును కలిగించు దానిని చూచుటకు గుమిగూడుతారు. హస్తకౌశలము, చేతి విన్యాసము యొక్క నైపుణ్యము వారిని ఏవిధంగా ఆనందింప చేస్తుందంటే ఎక్కడకు వెళ్ళాలి, ఏమి చెయ్యాలి వంటి విషయాలు మర్చిపోయి అసందర్భమైన కల్పనలో మునిగి తేలుతుంటారు. ఈ భ్రమ కలిగించే తమాషాలో మనస్సు కూడ సహకరిస్తుంది. నవ్వుట, ఏడ్చుట కూడా జరుగుతుంది.

ప్రకృతి యొక్క ఈ మాయాజాలములో సామాన్య మానవుడు అసాధారణమైన రీతిలో ఇబ్బంది పడుతు, ఉద్విగ్నుడు, ఖిన్నుడు, విపన్నుడౌతూ కనబడతాడు. అప్పుడప్పుడైతే ఇతను సినిమా తెర మీద కనిపించిన దృశ్యముల ద్వారా కూడా ప్రభావితుడై చిత్ర- విచిత్ర అనుభూతులలో తన్మయమైనట్లుగా కనిపిస్తాడు. అయితే మొత్తం నైపుణ్యం కెమెరా, ప్రొజెక్టర్, యాక్టర్, డైరెక్టర్ లచే నిర్మించబడిన వల మాత్రమే. కాని చూచేవాడికి మాత్రం, అతనికి తెరపై చలించే నీడ

కూడా నిజమనిపిస్తుంది మరియు దానికే కన్నీరు కారుస్తాడు, చిరునవ్వు నవ్వుతాడు, ఆక్రోశిస్తాడు మరియు ఆవేశపడుట కూడా గమనించగలము. ఇటువంటి విచిత్రములు, కుతూహలం కలిగించే తమాషాలు, తెలివికల వాళ్ళమనుకునే మనుష్యులను కూడా తమ పట్టులో అసాధారణంగా బిగిస్తాయి.

కళ్ళు తెరుచుకున్నపుడు, మత్తు దిగినప్పుడు, భగవంతుని దర్బారుకు చేరినప్పుడు ఏమిచేశామని అడిగినప్పుడు ఈ పగటి కలలు మనని ఎలా మోసగించాయో తెలుస్తుంది. అప్పుడు ఈ భ్రమలు నెత్తికి చుట్టుకుని ఎంత దారి మళ్ళించాయో మనని తమ చుట్టూ మతి భ్రమించిన వాని వలె ఎలా వివశులని చేసి తిప్పుకున్నాయో తెలుస్తుంది.

**చిక్కులలో పడుటకంటే పరిష్కరించుటకు ప్రయత్నము చేయండి**

భ్రమను కలిగించే దారులున్న ఈ భవనము నుంచి ఈ మాయాజాలము నుంచి తప్పించుకొనమని తత్త్వదర్శులు హెచ్చరిక చేస్తుంటారు. కాని మూర్ఖత్వమును వదలి బుద్ధిని అనుసరించమనే తెలివిని తలెత్తనీయకుండా చేసే దౌర్భాగ్యమును ఏమనాలి? దేవతలకు అసాధ్యమైన మానవజీవితంలోని దుఃఖం కలిగించే వినాశమునకు ఇది పృష్ఠభూమి. ఆశ్చర్యమేమిటంటే చదువుకున్నవారు, చదువులేని వారు, తెలివైనవారు, తెలివిలేని మూర్ఖులు అందరూ గుడ్డి గొఱ్ఱెల వలె ఒకరి వెనుక ఒకరు వెళ్తూ లోతైన గుంటలలో పడుతూ దుర్ఘటనలలో చిక్కుకుంటూ ముక్కుతూ మూలుగుతూ తమ ప్రాణం వదులుతూ వుంటారు.



ఇప్పుడు రండి, కొంచెము తెలివితేటలు తెచ్చుకుందాము మరియు తెలివైనవారివలె ఆలోచించడము ఆరంభిద్దాము. మానవజీవనము స్రష్టయొక్క బహుమూల్య సంపద, దానికి స్వయంగా సుసంస్కృతము మరియు ఇతరులను సమున్నతంగా చేయుట అనే రెండు ప్రయోజనాలు అప్పగించబడ్డాయి. దీనికొరకు తనదైన ప్రణాళిక వేరుగా ఏర్పాటు చేసుకోవాలి మరియు తన ప్రపంచాన్ని వేరుగా ఏర్పాటు చేసుకోవల్సివుంటుంది. సాలెపురుగు తనకొరకే గూటిని స్వయంగా నిర్మించుకుంటుంది. దానిని అప్పుడప్పుడు బంధనముగా భావిస్తూ వుంటుంది, ఏడుస్తూ –మొత్తుకుంటూ వుంటుందికూడా, కానీ ఎప్పుడైతే వాస్తవస్థితి అనుభూతి చెందుతుందో అప్పుడు మొత్తము గూటిని ఒక దగ్గరకు తీసి దాన్ని ఒక వుండగా చేసుకుని మ్రింగివేస్తుంది. అప్పుడు బంధనాలన్నీ త్రెగిపోయాయని తెల్సుకుంటుంది. మరియు ఏ స్థితిలో అనేక వ్యధలు, వేదనలూ సహించవలసివచ్చిందో అది శాశ్వతంగా సమాప్తమైపోయిందని తెలుసుకుంటుంది.

ఖచ్చితంగా దీని మాదిరిగానే ప్రకృతిలో ఉన్న రెండవ తథ్యము ఏమంటే ప్రతి మనిషి తన కొరకు తన స్థాయికి తగిన ప్రపంచమును తన చేతులతో తనే నిర్మించుకుంటాడు. అదే గూడులో అతను తన జీవితమును గడుపుతాడు. అందులో వేరెవరి జోక్యము లేదు. ప్రాపంచిక అడ్డంకులు మరియు సౌకర్యాలు వెలుగునీడల వలె వస్తూ పోతూ ఉంటాయి. వాటిని నిర్లక్ష్యము చేస్తూ ఏ ప్రయాణీకుడైనా

తను కోరిన మార్గంలో నిరంతరము ప్రయాణించగలడు. ముందుకు వెళ్ళేవారి కాళ్ళకు సంకెళ్ళు వేయగల ధైర్యం ఎవరికీ లేదు. మంచి లేక చెడు స్థాయికి చెందిన ఆశ్చర్య జనకమైన పనులు చేసే ప్రతి వారి యొక్క కథ - గాథ ఇలాగే ఉంటుంది. వారు ప్రతికూల పరిస్థితుల సన్నని తెరను తొలగించి తను కోరినదే చేస్తాడు. మానవుని దృఢ నిశ్చయంతో కూడిన సాహసం ముందు ఎప్పుడూ ఏవిధమైన ఆటంకము నిలబడలేదు మరియు ఇకముందు కూడా నిలబడదు. మనిషి అటువంటి ధాతువుతోనే నిర్మించబడ్డాడు. "మనిషి తన అదృష్టమును తానే నిర్మించుకుంటాడు" అనే మాటలో పూర్తి నిజమున్నది. అతనే తన చేతులతో పడిపోవుటకు గోతిని త్రవ్వుకుంటాడు మరియు కోరితే పైకి లేచుటకు పద్ధతిగా ఉన్న మెట్లు గల మీనారును ఎన్నుకొనగలడు.

తనను తాను దీన-హీన, దయనీయ, దరిద్ర, అసహజ, అభాగ్య, బాధితులుగా తలచేవారు దుస్సహ పరిస్థితులలో చిక్కుకుని ఉన్నామని అనుకుంటారు. కానీ ఎవరైతే తమలో పైకిలేవగలిగే మహిమాన్వితమైన అంతస్థుకు చేరగలిగే శక్తి ఉన్నదని నమ్ముతారో వారు ప్రతికూలతను అనుకూలతగా మార్చుకొనగలుగుటలో కూడ సమర్థులై ఉంటారు. పైకి లేచుటకు ఎవరికైనా శ్రేయస్సును ఇవ్వవచ్చు మరియు పతనమగుటకు దోషారోపణ కూడ ఎవరిపైనైనా వేయవచ్చును. కాని వాస్తవము ఏమిటంటే వ్యక్తిత్వము మరియు కర్తృత్వమును ఉన్నతము చేయుటకు మరియు పతనము చేయుటకు తనే బాధ్యుడు అనే



సిద్ధాంతము అన్నింటికంటే సరియైనది.

నికృష్టస్థితిలో ఉండేవారి స్థితిపై కన్నీరు కార్చుడము అనుచితం కాదు. వారికి సహాయము చేయుటకూడా మానవోచిత కర్తవ్యమే. అలాగే అసహాయులని అనబడేవారి మనోబలము పెంచనంతవరకు వారిలో పురుషార్థపూర్వకంగా ముందుకెళ్ళే సంకల్పం పుట్టించనంతవరకు, బయటనుండి ఆరోపించబడిన సహాయం చిరస్థాయి పరిణామం ఉత్పన్నం చేయలేదని మర్చిపోకూడదు. ఉత్కంఠ యొక్క అయస్కాంతశక్తి ఎంత శక్తివంతమైనదంటే దాని సహాయంతో నిశ్చయంగా ప్రగతి యొక్క మార్గమును ప్రశస్తము చేయవచ్చును. ఈ సత్యమును కూడా గుర్తుంచుకోవాలి. "భగవంతుడు కూడా తమకు తాము సహాయం చేసుకునే వారికే సహాయం చేస్తాడు." దీనులు-దుర్బలురైతే ప్రకృతి కూడా వారి చావు వారినే చావనీయమని నిర్లక్ష్యముగా వదిలివేసి ముఖం తిప్పుకుని తన దారిన తాను పోతున్నట్లు చూస్తాము. శాస్త్రకారులు మరియు ఆప్తజనులు ఈ తథ్యమును అడుగడుగునా ప్రతిపాదించారు.

వేదాంతశాస్త్రములో నాలుగు గొప్ప సూత్రములున్నాయి. "తత్త్వమసి", "అయమాత్మా బ్రహ్మ", 'సో-హమ్' "ప్రజ్ఞానం బ్రహ్మ". ఈ నాలుగింటి అర్థ మొకటే. సంస్కరించబడిన జీవాత్మయే పరబ్రహ్మ. వజ్రం సంస్కరించబడిన బొగ్గు తప్ప మరేమీ కాదు. ఆవిరిగా పైకెగిరిన నీరే స్రావితజలం (డిస్టిల్డ్ వాటర్), దాని శుద్ధతపై నమ్మకముంచి దాన్ని ఇంజెక్షన్ల రూపంలో అపాయకరమైన పనులలో ఉపయోగిస్తారు.

మానవుడు దారితప్పిన దేవత తప్ప మరేమీ కాదు. అతడు తనపై పేరుకుపోయిన మురికిని, మైలను, కషాయకల్మషములను తొలగించి విసిరివేస్తే అతని ముగ్ధమనోహరమైన అతులిత సౌందర్యము చూడముచ్చటైనది. గాంధీ మరియు అష్టావక్రుని దృశ్యమాన కురూపత వారి ఆకర్షణ, ప్రతిభ, ప్రామాణికత, మరియు ప్రభావగరిమలో కొద్దిగానైనా తేడా కల్గించలేకపోయింది. మనుష్యుని యొక్క అంతఃకరణ సౌందర్యము బయటపడి నప్పుడు బాహ్యసౌందర్య మాహాత్మ్యం ఏమీ వుండదు.

గీతాకారుడు ఈ సత్యమును అనేక సందర్భములలో నొక్కి వక్కాణించాడు. " మానవుడు తనకు తనే శత్రువు మరియు తనకు తానే మిత్రుడు". మనసే బంధనములకు మరియు మోక్షమునకు ఒకే ఒక్క కారణము. "నిన్ను నీవు ఉన్నత స్థాయికి చేర్చుకో, పతనము చెందవద్దు". ఈ వచనములలో – అలంకారము లాంటిదేమీ లేదు. ప్రతి వాక్యము అక్షరసత్యమే. ఒక ఆప్తపురుషుడు, "మనిషి యొక్క ఒక గుప్పిటలో స్వర్గం మరియొక గుప్పిటలో నరకమున్నది. అతను తన కొరకు ఈ రెండింటి నుంచి ఏదో ఒకదానిని తెరుచుటకు పూర్తి స్వతంత్రము కలిగియున్నాడు" అని అన్నాడు.

**అతనిని జడంలో కాక చైతన్యంలో వెతుకుదాము**

విధాత మాత్రమే నిర్మాత. భగవంతుని ఆజ్ఞ లేనిదే ఆకైనా కదలదు. రెండు ప్రతిపాదనలతో పాటు ఇంకొకటి కలపాలి. భగవంతుని కలియుటకు, ఆయనకు నివేదించుకొనుటకు అతి



దగ్గరి స్థానం అంతఃకరణయే. భగవంతుడు సర్వవ్యాపి మరియు ఆయన ఎక్కడైనా ఉన్నాడు అని నమ్ముతాము. కానీ ఎక్కడెక్కడికో పరుగెత్తుట నుంచి తప్పించుకోవాలంటే తన యొక్క అంతఃకరణమునే పరీక్షించుకోవాలి. ఆ పరదా వెనుక కూర్చున్న పరమాత్మను ఇష్టమైనంత సేపు చూచుటకు, హృదయమును తెరిచి కలుసుకొనుట, కౌగలించుకొను కోరికను సహజంగానే పూర్తి చేసుకోవాలి. భావుకతను రెచ్చగొట్టుట లేక కలలలో తేలిపోవుట వలన ఉపయోగమేమీ లేదు.

భగవంతుడు జడము కాదు చేతనము. ఆయనను ప్రతిమలకి పరిమితము చేయలేము. చైతన్యము చైతన్యముతోపాటే పాలు నీళ్ళవలె కలిసిపోగలదు. మానవ అంతఃకరణమే భగవంతునికి అన్నింటికంటే దగ్గరైన మరియు సునిశ్చిత స్థానం కాగలదు. భగవద్దర్శనం, సాక్షాత్కారం, ప్రభుసాన్నిధ్యం వంటి ఉచ్ఛస్థితి యొక్క రసాస్వాదన ఎవరు నిజంగా చెయ్యదలుచుకున్నారో వీరు బాహ్యప్రపంచం వైపునుంచి కళ్ళు మూసుకుని తన అంతరంగంలోనికి ప్రవేశించాలి మరియు ఎవరిని పొందుటకు, చూచుటకు కష్టసాధ్య మరియు శ్రమ సాధ్యమైన ప్రయత్నం చేస్తున్నారో, ఆయన చాలా దగ్గరగా విరాజమానుడై ఉన్నాడు. తేలికైనదానిని కష్టసాధ్యం చేసుకొనుట, ఈ శీర్షాసనము వేయుట కూడా మనిషి యొక్క ఇష్టం మరియు చేష్టలపై ఆధారపడి ఉన్నది. అంతరంగంలో ఉండే భగవంతునికే నిజానికి కోరిన వరముల

నిచ్చి తృప్తి పరచగల సామర్థ్యము వున్నది. బయటి వారు లేక దేవతలు అంతరంగంలోని చైతన్యమును గురించి జ్ఞాపకం చేయగలరు. లేదా ఏదోవిధంగా మనస్సును ఆనందపరచే మాధ్యమం కాగలరు.

మందిరం తయారుచేయించాలని తపన చెందుతున్న భక్తుడు ఒక సూఫీ సంతును మందిరం యొక్క రూపురేఖలు తయారుచేయమని ప్రార్థించాడు. ఆ సంతు అత్యంత గంభీరంగా భక్తునితో, "భవనం నీ కోరిక ప్రకారం పనివారి సహాయంతో బడ్జెట్‌కు అనుగుణంగా తయారుచేయించుకో. కాని ఒకమాట నేను చెప్పేది విను, అందులో ప్రతిమ స్థానంలో విశాలమైన అద్దం ప్రతిష్ఠించు, అందులో తమ ప్రతిబింబం చూసుకొని దర్శకులు ఈ నిజం తెలుసుకోగలగాలి, భగవంతుని నివాసం ప్రత్యేకంగా తయారైన శరీరమనే కళేబరంలో ఉన్నదని లేక ఆత్మశక్తిని సంస్కరించుకోగలిగితే ఈ శరీరము భగవంతునిగా వికసింపగలదని తెలుసుకోగలగాలి. ఇంతేకాక ఆ ఆత్మశక్తి పాత్రతననుసరించి ఎల్లప్పుడూ వరదానముల వర్షము కురిపించగలదు." అని అన్నాడు.

భక్తునికి ఏదేదో చేసెయ్యా లనే చౌకబారు భావుకత నుంచి స్వేచ్ఛ లభించినది. ఆయన ఒక పెద్ద హాలు నిర్మించి నిజంగానే ఒక ప్రత్యేక స్థానంలో ఒక పెద్ద దర్పణం ప్రతిష్ఠింపజేశాడు. దానిని చూసి దర్శకులు తమ అంతరంగంలో ఉన్న భగవంతుని చూడాలని



మరియు దానిని పరిశుభ్రము చేసి భగవంతుడిని చూసే ప్రయత్నము చెయ్యాలని తెలుసుకోగలుగుతున్నారు.

మనస్తత్త్వశాస్త్రజ్ఞులు చెప్పేదేమిటంటే మనస్సుయొక్క స్థితే పరిస్థితులను ఉత్పన్నం చేస్తుంది. మనిషి ఎలా ఆలోచిస్తాడో అలాగే చేస్తాడు. మరియు అలాగే తయారవుతాడు. చేసిన మంచి చెడు పనులే సుఖదుఃఖముల రూపంలో మన ముందుకొస్తాయి. వాటి ఆధారం పైనే ఏడ్చుట లేక నవ్వుట అనే స్థితి ఏర్పడుతుంది. అందువల్లనే పరిస్థితుల యొక్క అనుకూలత మరియు బాహ్యం నుండి లభించే సహాయమును పొందాలనే ఆలోచనతో తిరిగే బదులు భావన, నమ్మకం, ఆకాంక్ష, విచారణ మరియు పద్ధతులను సంస్కరించుకొనట మనేది వెయ్యి రెట్లు మేలు చేస్తుంది. క్రొత్త సాహసమును ప్రోగు చేసుకొని, క్రొత్త కార్యక్రమమును తయారుచేసుకునే ప్రయత్నం చేయాలి మరియు తనచే నాటబడినదానిని కోయుట నిశ్చయమనే సత్యంపై విశ్వాసముంచాలి. దారి తప్పకుండా ఉండుటకు ఇదే ఒక సునిశ్చిత మార్గము.

మనిషి తన స్వరూపమును, శక్తిని, గొప్పతనమును, లక్ష్యమును మరియు మార్గమును మర్చిపోయి అసంఖ్యాకమైన ఆపదలలో చిక్కుకుంటాడనేదాన్ని ఆధ్యాత్మవేత్తలుకూడా తర్కము, తథ్యము, ప్రమాణము మరియు ఉదాహరణలను ఇంకోవిధంగా నివేదించారు. తనను తాను సరిదిద్దుకోగలిగితే తన సరియైన

ప్రతిబింబం వ్యక్తులు మరియు పరిస్థితులలో వెలుగుతూ కనిపిస్తుంది. ఈ ప్రపంచం గుండ్రని గోపురం వలె తన ఉచ్చారణనే ప్రతిధ్వనిస్తుంది. తనవంటివారే గుంపుగా చేరుతారు మరియు మంచి చెడు అభిరుచులను ఉత్తేజితం చేయుటలో సహాయపడతారు. దుష్టుల, దుర్జనుల చుట్టూ సరిగ్గా అదే స్థాయికి చెందిన సమూహములు తయారవుతాయి. దీనికి ధీటుగా శీలసంపన్నులు, సజ్జనుల వంటి ఉన్నతస్థాయి ప్రతిభావంతులు కలిస్తే సముచిత లాభం లభిస్తుందనేది కూడా సునిశ్చితము.

**నీచత్వంనుండి బైటపడండి - మహిమను ఆశ్రయించండి**

మేఘములు అన్ని ప్రదేశాల్లో సమానంగానే వర్షిస్తాయి. కాని వాటిలోని నీరు ఎక్కడ ఎంత లోతు ఉంటుందో, ఎంత యోగ్యత ఉంటుందో అంత మాత్రమే నిలువ ఉంటుంది. వర్షం యొక్క అనుగ్రహం వలన విస్తారమైన భూక్షేత్రంలో పచ్చదనం పెరిగి ఆహ్లాదపరుస్తుంది, కానీ ఎడారుల్లో మరియు బండఱాళ్ళలో ఒక గడ్డిపోచ అయినా పెరుగుట కనబడదు. అందులో మేఘముల పక్షపాతమేమీ లేదు, భూమియొక్క సారహీనతే ముఖ్య కారణము.

ఉతకనిదే రంగెలా మెరుస్తుంది? కరిగించకుండా ఎవరు పోతపోసి చూపగలరు? మలమూత్రాలతో నిండిన బాలునికి అతని తల్లి స్నానము చేయించి శుభ్రం చేసిన తరువాతగాని ఒడిలోకి తీసుకోదు. మైలమురికితో నిండిన నీరు త్రాగుటకు ఎలా పనికొస్తుంది? దుమ్ముతో నిండిన అద్దంలో రూప మెలా కనబడు



తుంది? మండే నిప్పుపై బూడిద పొర కప్పి ఉంటే దాని వేడిని, కాంతిని గుర్తించలేము. మేఘములచే ఆవరించబడిన సూర్య, చంద్రుల కాంతి భూమికి చేరదు. పొగమంచు ఆవరించున్నప్పుడు పగటి సమయంలో కూడా రాత్రివలే చీకటి వ్యాపించి ఉంటుంది మరియు కొద్ది దూరంలో ఉన్న వస్తువులు కూడా కనబడవు.

ఈ ఉదాహరణలు అన్నింటినీ చూస్తూ మనిషి లోభమనే సంకెళ్ళలో, మోహమనే బంధనాలలో మరియు అహంకారమనే గొలుసులతో బంధించబడివుంటే అతని సమస్త సామర్థ్యములు ఎందుకూ పనికిరావని ఊహించవచ్చు. బంధింపబడిన పనివాడు బలమైన త్రాడుచే బంధించబడిన పశువు వలె విసుగుచెంది అశక్తుడై ఉంటాడు. వారు తమ వాస్తవిక పరాక్రమమును కోల్పోయి యజమాని చెప్పినట్లు నడుచుకొనుటకు వివశులై ఉంటారు. కీలు బొమ్మలు తమంతట తాము లేవలేవు, నడువలేవు కదా. గారడీవాడు మాత్రమే వాటిని ఆడించి గెంతించ గలడు.

కుసంస్కారముల మరియు చెడు ఆచరణముల ద్వివిధ వత్తిడే మనుష్యుని మౌలికచింతనతో సరైన మార్గము ననుసరించుటలో పెద్ద అవరోధాలుగా నిలబడతాయి మరియు ఉత్కృష్టత దిశలో సహజముగా సంభవమయ్యే ప్రగతికి పెద్ద అడ్డుగా ఏర్పడతాయి. అంతరాత్మ ఉన్నత స్థానమునకు చేరమని చెప్తుంది కాని శిరస్సుపై ఆవరించి ఉన్న దుష్ట ప్రవృత్తుల

ఆకాశమంత విస్తృతి పతన దిశవైపుకు వత్తిడి తెస్తుంది. ఫలితంగా మనిషి త్రిశంకుని వలే మధ్యలోనే వ్రేలాడుతూ ఉంటాడు. ఈ అసమంజసం అలాగే ఉంటుంది. మరి మనిషి ఏమౌతాడు, భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియదు.

ఈ విషమ విడంబన నుండి తప్పించుకొనుటకు ఒకే ఒక ఉపాయము ఉన్నది, అది దోష దుర్గుణములనబడే ఏ బరువైన బండఱాళ్ళు తలపై మోయబడుచున్నాయో వాటిని ఏ విధంగానైనా తొలగించి పడవేయాలి. అంత బరువైన ఆపదను తలపై మోస్తూ కొంచమైననూ ముందుకెళ్ళగలుగుట అసంభవము. వాసనలు మనిషిని నిమ్మపండువలే పిండివేస్తున్నాయి. జీవితంలో నుంచి ఆరోగ్యము, సంతులనము, ఆయుష్షు వంటి అన్నిటిని పిండివేసి దానిని తొక్కవలె నిస్తేజంగా తయారుచేస్తున్నాయి.

తృష్ణల లోయ ఎంత లోతైనదంటే దానిని రావణుడు, హిరణ్యకశిపుడు, వృత్రాసురుడు వంటి పరాక్రమవంతులు కూడా పూర్తి బలమును పందెముగా పెట్టినా కూడా పూడ్చివేయుటలో కొద్దిగా కూడా సమర్థులు కాలేకపోయినారు. సికిందర్ వంటి విజయ సాధకుడు కూడా పిడికిలి బిగించి ఈ లోకంలోకొచ్చి చివరకు చేతులు చాచిపెట్టి వెళ్ళిపోయాడు. అహంకారమును ప్రదర్శించే దర్పములో ప్రపంచం మొత్తమును సవాలుచేసే మరియు తొడలు చరిచే దుస్సాహసులైన రాక్షసులలో ఎవ్వరూ ఇప్పుడు కనబడుట లేదు. రాజులయొక్క మణులతో నిండిన రాజమకుటములు



మరియు సింహాసనములు భూమిపై పడి ఎక్కడ దుమ్ములో కలిసిపోయాయో ఎవరికి తెలుసు? ఈ క్రియాకలాపాలన్నీ మనుష్యులపై ఉన్మాదం వలె ఆవరించి ఉన్న పైశాచిక దుష్ప్రవృత్తులదే. మరియు అతి విలువైన జీవన సంపదను గవ్వలవలె కోల్పోవుట దిగ్భ్రమమును కలిగిస్తుంది.

స్వార్థము గెలవాలనే గాఢమైన కోరిక వల్ల నిజానికి అనర్థంతప్ప మరేమీ చేతికి అందదు. స్థితి మయసభ వలె అవుతుంది. అందులో ప్రవేశించిన దుర్యోధనుడికి జలం స్థానంలో నేల మరియు నేల స్థానంలో జలం కనిపించసాగింది. దానివలన ఏమి చేయాలో తెలియక నిరంతరం తిరస్కరింప బడుట -బహిష్కరింపబడుట జరుగుతుంది. తమ చాతుర్యమును గురించి బడాయి చెప్పేవారు చేయగూడనిదే చేస్తుంటారు. ఈ వ్యామోహమునకు సమ్మోహనము అనే పేరు పెట్టుట తప్ప ఇంకేమి అనగలము? ఈ దుర్గతి మరియు దుర్గంధముతో నిండిన దుర్దశే మానవ జీవితము యొక్క నియతి అనిపించుచున్నది.

ఏదేమైనా నిజమేమిటంటే సగటుమనిషి ఈ పరిస్థితుల లోనే ఇష్టపూర్వకంగాకాని, విసుగుచెందికాని అలవాటుపడి జీవిండము చూస్తాము. చాలామంది మెడకు కట్టబడి మరియు ఛాతిపైన ఎక్కినట్లు కనబడే హానిని లాభంగాను, లాభమును హానిగాగాని అనుకునేవాళ్ళకు ఇలాంటి దుర్గతే కలుగుతుంది.

క్రుళ్ళిన కాలువలలో పెరిగే పురుగులు తమ దయనీయ

స్థితిని గురించి గుర్తించను కూడా గుర్తించవు. ఆ స్థితినుండి తప్పించుకునే క్రొత్త ఆలోచన కూడా ఏమాత్రమూ చేయలేవు. ఇలా పురుగుల మాదిరిగానే ఉండేట్లయితే పుష్పములపై ఎగిరే సీతాకోకచిలుకల మాదిరిగా ఆకర్షణీయంగా ఉండాలి అనుకునే మానసికస్థితి ఏర్పడదు. ఆకాంక్ష లేనప్పుడు ఇక ఉన్నతికి సంబంధించిన ఆలోచన కూడా ఎక్కడనుంచి ఎలా పుట్టగలదు?

మానవ జీవితము యొక్క పరమ పురషార్థము సర్వోన్నత స్థాయికి చెందిన సౌభాగ్యము ఒకటే ఉన్నది. అది తన నీచ మానసిక స్థితి నుంచి రక్షణ పొందుట - భ్రష్టచింతన మరియు దుష్టఆచరణా స్వభావం ఇంకా గాఢంగా పెంచుకొనుటకు తిరస్కరించాలి. తప్పు తెలుసుకున్నపుడు వెనుకకు మరలుటలో తప్పేమీ లేదు. అంకెలు లెక్కపెట్టుట మరచిపోయినప్పుడు మరల క్రొత్తగా లెక్కపెట్టుట ఆరంభించుటకు తెలివైనవారు సంకోచించవలసిన పనిలేదు. నిజమైన అర్థంలో జీవితము భూమిపై నివసించే దేవత. నరకీటకము, నరపశువు, నరపిశాచం వంటి స్థితిని అతను ఇష్టపూర్వకంగానే స్వీకరించాడు. అతను కాయకల్పం వంటి పరివర్తన గురించి ఆలోచించగలిగితే అతనికి నర-నారాయణుడు, మహామానవునిగా మారుటకు కూడా ఎంతో సమయం పట్టదు. చివరకు అతను ఋషుల, తపస్వుల, మనస్వుల మరియు మనీషుల యొక్క వంశజుడే కదా.



## 2. ధర్మధారణ యొక్క వ్యవహారికత

శాంతిగా ఉండే సమయంలో సైనికుల యొక్క అస్త్ర-శస్త్రములు స్టోర్‌రూమ్‌లో నిలువ చేయబడి ఉంటాయి. కాని యుద్ధము నెత్తిమీదకు వచ్చినపుడు వాటిని బైటకు తీసి సరిచేసి సిద్ధం చేయుబడతాయి. ఖడ్గములు మరలా క్రొత్తగా సానబెట్టబడతాయి. ఇంటిలోని నగలు సామాన్యంగా ఇనుపపెట్టె లేక లాకర్‌లో ఉంచబడతాయి. కాని వివాహం, పండుగ సమయంలో వాటిని బైటకు తీసి కొత్తవిగా కనబడేటట్లు మెరుగుపెట్టబడతాయి. వర్తమాన యుగసంధికాలంలో అస్త్రములు-ఆభూషణాల వలె ప్రతిభాశాలురు ఉపయోగించ బడతారు. వ్యక్తిత్వాలను ప్రఖర ప్రతిభాసంపన్నము చేయుటకు ఇది ఆపత్కాలీన సమయము వంటిది. ఈ సమయములో ముక్కలైనవారిని తత్పరతతో బాగుచేసి సరిచేయాలి.

మన స్వీయ సమర్థత, దక్షత, ప్రామాణికత మరియు ప్రభావ ప్రఖరత ఒకే ఒక ఆధారంపై రాటుదేలుతుంది. అది చింతన, నడవడిక మరియు వ్యవహారంలో ఉత్కృష్టతలను అధికంగా కలిగివుండుట. సంస్కారములేక, అస్తవ్యస్థముగా ఉండేవారు నికృష్టమైన జీవితం గడుపుతుంటారు. ఇతరులకు సహాయం చేయగలుగుటకుబదులు తమ జీవితావసరముకు కూడా ఎవరెవరి ముందో ప్రాధేయపడుట, చేయిచాచుట లేక దొంగతనం చేయుట చేసో చాలా కష్టంగా కాలము గడుపు తుంటారు. తుంటారు.

కానీ ప్రఖరప్రతిభ కలవారి ప్రత్యేకతలు మణిమౌక్తికముల వలే మెఱుస్తుంటాయి. ఇతరులను ఆకర్షిస్తూ ప్రభావితంకూడా చేస్తారు మరియు ఇతరులకు సహాయపడుటలో కూడా సమర్థత చూపిస్తారు. సహయోగములు సమ్మానములు వీరి వెనకా ముందు తిరుగుతూ ఉంటాయి. మారుతున్న ఈ సమయంలో సరైన తీరుతెన్నులేనివారు చెత్త-చెదారము లాగ చీపురుతో ఊడ్చి ఎక్కడో దూరంగా విసిరి వేయబడతారు. జీవనశక్తి దృఢంగా ఉండేవారే అనారోగ్యం నుండి, కష్టముల నుండి మరియు తుఫానుల నుండి రక్షింపబడతారు.

సామర్థ్యమును, ఓజస్సును, మనస్వితను, తేజస్సును మరియు సాహసమును వర్చస్సు అని అంటారు. ఇవే ఆ దివ్య సంపదలు. వీటిద్వారా ఈ ప్రపంచం యొక్క బజారులో కోరుకున్న వన్నీ పొందవచ్చు. ఎవరి వద్దనైతే వైభవము, పరాక్రమములు ఉంటాయో వారే ఇతరులకు సహాయము చేయగలరు. రాబోయేరోజులలో ఇటువంటివారి అవసరము అడుగడుగునా ఉంటుంది. వారి ప్రతిభ సాధారణమైనవారితో పోలిస్తే చాలా రెట్లు అధికంగా ఉంటుంది. ప్రపంచం యొక్క వాతావరణమును వారే బాగుచేయగలరు. వారు తమను తాము బాగుచేసుకుని తమ సృజన సామర్థ్యాన్ని అసందిగ్ధముగా ఋజువుచేసుకుంటారు. పరిస్థితుల ప్రమాదకరస్థితిని చూస్తూ వారు బాగుపడటమనేది అత్యంత ఆవశ్యకమే, కానీ ఈ కఠినమైన పనిని చేయుటకు తమ వ్యక్తిత్వాన్ని సంస్కరించుకొనినవారే విపత్కర సమయంలో కొంత



మహత్వపూర్ణ భూమిక నిర్వహించుటలో సఫలమవ్వగల రని ఋజువుచేసుకోవాలి. ఈ స్థాయిని పొందగలుగుటకు గీటుఱాయి ఒక్కటే ఉన్నది. అది తమ వ్యక్తిత్వమును దుర్గుణాల నుంచి తప్పించి సర్వతోముఖీ సమర్థతతో సుసంపన్నము చేసుకోవాలి. సద్గుణముల సంపద అధిక పరిమాణములో ఆర్జించ గలగాలి.

ఇతరులను ఎలా తయారుచేయాలి, అన్నదానికి ఒక మండలిని ఏర్పాటు చేసుకోవాలి - పనిముట్టు యొక్క ఆకారాన్ని ఒక మూసలో పోసి కావలసిన విధంగా నిర్మించుకుంటాము కదా! ఇతరులు ఎలా తయారవ్వాలి, ఎలా మారాలి, ఈ ప్రయోగం మొట్టమొదట మనమీదే చేసుకోవాలి. ఈ పనిని ఎంతవరకు చేయవలెనో అంతవరకు మాత్రమే చేయాలి. చేతులను, కాళ్ళను మనము ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోగలిగినప్పుడు, ఇచ్ఛానుసారము మార్పులు, చేర్పులు చేసుకోగలిగినప్పుడు మన స్వంత ప్రఖరతను సద్గుణములతో సుసజ్జితము చేసుకుని మిరిమిట్లుకొలిపేటట్లు ఎందుకు చేసుకొనలేము?

ఇన్నాళ్ళు సోమరితనము, నిర్లక్ష్యము, తిరస్కారము మరియు సవరింపబడని స్థితి సహించబడేది, కాని మారుతున్న యుగమునకు అనుగుణంగా ఇప్పుడుమాత్రం ప్రతివొక్కరు తమను తాము క్రొత్త యుగం యొక్క క్రొత్త మనిషిగా మారాలని ఒకరిని మించి ఇంకొకరు ప్రయత్నాలు చేయాలి. ఆ మార్పునకు ఋజువు చూపిస్తూ సమాజం మొత్తము, విశాలమైన వాతావరణము మారిపోవుటకు ప్రోత్సాహించుటయేకాక అది

గత్యంతరములేని స్థితిగా ఒత్తిడిని తీసుకునిరావాలి.

శరీరములు ఏవిధంగా నిర్మించబడుతున్నాయో అది దాదాపు అదే ఆకారంతో ఉంటాయి. కాని గుణ, కర్మ, స్వభావములలో కోరిన ఉత్కృష్టత పొందుపరుస్తూ దాని కారణంగా ఇదే శరీరంలో దైవత్వాన్ని దర్శించగలిగేటటువంటి అద్భుతమును సృష్టించవచ్చును. దేవీదేవతల సంఖ్య తక్కువేమీ కాదు. వారందరి పూజ- ఉపాసనల మాహాత్మ్యం వర్ణించబడినది కానీ పరీక్ష అనే గీటురాయిపై నిరూపణ అరుదుగా మాత్రమే లభిస్తుంది. భక్తులు తరుచుగా నిరాశవ్యక్తం చేస్తూ తమ అపజయాలకు ఈ విధానాలన్నింటినీ తిడుతూ కనబడుతుంటారు. అపవాదుకు బదులుగా ఏ కొద్దిమందికో ఉపాసనల సఫలత లభిస్తుంది. కాని ఒక దేవతను మాత్రం సముచితమైన సాధన చేసినపుడు నగదు రూపంలో సత్పరిణామము చేతికి అందుట చూడగలము. అదే ''జీవనదేవత''. దీనియొక్క సంస్కరించబడిన స్వరూపమే కల్పవృక్షము. తమలోనే ఉన్న రిద్ధి- సిద్ధుల భాండాగారమును వెతకకుండా ఎందుకు కుండలోనే ఒంటెను వెతుక్కుంటారో తెలియదు. ఆత్మవిశ్వాసమును మేల్కొల్పగలిగి తనను తాను సంస్కరించుకొనుట వలన లభించగల సంపదలు, విభూతులపై విశ్వాస ముంటే ఎంత బావుండేది.

ప్రాచీనకాలంలో శిశువు లందరూ ఆరోగ్యంగా పుట్టేవారు. అప్పుడు వారికి కొంత వయస్సు వచ్చేసరికి వ్యాయామశాలలో తీవ్రమైన కసరత్తులు చేయుటకు పంపేవారు. కానీ ఇప్పుడు



పరిస్థితి మారిపోయింది. వికలాంగులు, రోగిష్టులు, దుర్బలురైన ఈ తరపు పిల్లలను వ్యాయామశాలకు పంపలేరు. వారికి ఆరోగ్య రక్షణ కొరకు ఉపయోగపడే సామాన్య నియమములను గురించి తెలిపి అలవాటు పడునట్లు చేస్తే సరిపోతుంది. అన్ని బలములు కలిసుండే ఆత్మబలమును పొందుట కొరకు ఆధ్యాత్మిక ప్రయోగములు చేయాలి. ప్రాచీనకాలంలో అవి తపము, సాధన మరియు యోగాభ్యాసములతో ఆరంభమయ్యేవి. కానీ ఈనాడు వ్యక్తిత్వదృష్టితో వికృతి చెందిన తరమునకు ఆధ్యాత్మికతకు చెందిన ప్రారంభిక సాధనలు చేయుటయే చాలు. హైస్కూలు చదువునందు ఉత్తీర్ణుడు కాకుండా కాలేజి చదువుకు ప్రణాళిక తయారుచేయుట వ్యర్థము.

### పంచశీలముల నభ్యసించండి

ప్రాచీనకాలంలో ప్రతివొక్క సాధకుడు ఆరంభములో యమ - నియమములను సాధన చేయవలసి వచ్చేది. అందులో సత్యం, బ్రహ్మచర్యము, అహింస, అస్తేయము, అపరిగ్రహము మొదలైనవాటిని అనివార్యంగా సాధన చేసేవారు. ఆ కాలంలోని సామాజిక వాతావరణంలో అవి సర్వసాధారణమై ఉండవచ్చును. కానీ ప్రస్తుత స్థితిలో అలా కనిపించుట లేదు. ఇప్పుడైతే వ్యవహారిక పంచశీలములు అలవాట్లలో సమ్మిళితం చేయగల్గినా కూడా పని జరిగిపోతుంది. శ్రమశీలత, మితవ్యయం, శిష్టత, సువ్యవస్థ మరియు సహకార మనే పంచశీలములు మన క్రియాకలాపాల్లో కలిసిపోగలిగితే ప్రాచీనకాలంలో చేసిన తపస్సాధనకు సమానమైన

సాధనాత్మక సాహసమౌతుందని అనుకోవచ్చును.

**1. శ్రమశీలత** - సోమరితనము, నిర్లక్ష్యం, విలాస జీవితం, ఆడంబరము మొదలైనవాటి కారణంగా మనిషి లంచగొండిగా తయారయ్యాడు. ఉపలబ్ధ శక్తిలో నాలుగవవంతు కూడా ఉత్పాదక శ్రమలో నియోగింపబడుట లేదు. సోమరితనములో శారీరక, మానసిక అసమర్థత పెరుగుతుంది. ఆర్థిక మరియు అన్ని ఇతర ప్రగతుల ద్వారములు మూసుకు పోతాయి. శ్రమ లేకుండా శరీరము రోగరహితముగా, శక్తివంతంగా ఉండదు. శ్రమ లేకుండా ఉత్పాదన కూడా సంభవం కాదు. స్త్రీ - పురుషులు శ్రమ చేయకుండా ఉండుటలోనే గొప్పదనముందని అనుకొనుట, పనిదొంగలుగా, తక్కువ శ్రమతో అధికాధిక లాభం పొందాలనే ప్రవృత్తులు కలిగివుండటవే సమాజము వికలాంగిగా తయారవుటకు కారణము.

ఈ భయానకత నర్థము చేసుకుంటూ సమయమునకు తత్పరత మరియు తన్మయతతో నిండిన పరిశ్రమతో కలిసిన దినచర్యను ఏర్పాటు చేసుకోగలిగితే ఉన్న సమయము మరియు సాధనాలతోనే ప్రగతిశీలతతో కలిసివున్న అనేక సత్పరిణామములు లభిస్తూ ఉండగలవని తెలుస్తుంది.

**2. మితవ్యయము** - అపవ్యయం నేటి రెండవ శాపము. దుర్వ్యసనములు, ఫ్యాషన్ మరియు ఆభూషణముల వంటి ఆడంబరముల కొరకు ఎంత సమయం మరియు డబ్బు ఖర్చు అవుతుందో, మరి దానిని మిగుల్చుకోగలిగితే మనకు మరియు



ఇతరులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. నిరర్ధకమైన ఖర్చులకు అంతమే లేదు. దానిని ఎంతవరకైనా చేయవచ్చును. దానిపై తీవ్రమైన కోరిక ఎప్పుడైతే పెరుగుతుందో దానిని తీర్చుకొనుట సాధారణ శ్రమ, కౌశలమునకు సాధ్యమే కాదు. అప్పుడు నమ్మకద్రోహము, దుర్మార్గములను ఆశ్రయించనిదే పని జరుగదు. ఈ ధన ప్రదర్శన వలన ఎప్పుడైనా ఎక్కడైనా మంచి సన్మానము లభించవచ్చునేమో కాని ఇపుడు మాత్రం దానివలన ఈర్ష్యమాత్రవే పుడుతుంది. ఫలితంగా వారికి నకలుగా తయారగుట లేక వారిని నీచంగా చూపించే ప్రతిక్రియ కనబడుతుంది. ''సాదా జీవితం, ఉన్నత ఆలోచన'' వంటి ఉత్కృష్టతకు ఒకరకంగా సమాప్తి అనే అనిపిస్తుంది. ఉదారతను చరితార్థము చేయుట అపవ్యయమునుంచి కొంత మిగిలినప్పుడు మాత్రమే కదా.

**3. శిష్టత** - శిష్టత అనేది సభ్యత యొక్క ఆధారశిల మరియు అశిష్టత, అసభ్యత యొక్క అన్నింటి కంటే చెడు ప్రతిక్రియ. ఇతరులపట్ల అగౌరవము మరియు తన అహంకారము కలయిక వలననే ఎంత గర్వము పెరుగుతుం దంటే వ్యక్తి యొక్క గౌరవము తగ్గుతుంది. సభ్య, మధురమైన వినయము సజ్జనోచితమైన వ్యవహారము యొక్క ప్రముఖ చిహ్నము. ఈరకమైన ప్రవర్తన పెద్దలయెడలనే కాక చిన్నవారి యెడల కూడా అంతే తత్పరతతో ఉండాలి.

''వినయము వెల చెల్లించకుండానే లభిస్తుంది. కాని దానితో

అన్నిటిని కొనవచ్చును." ఈ వాక్యము చాలా మహత్వపూర్ణ మైనది. వినయము కలిగున్నవారి ఇంటిలో కలహములు ఉండవు. సౌమనస్యము యొక్క స్వర్గము వంటి వాతావరణము ఏర్పడుతుంది. వినయము కల వ్యక్తికి మిత్రులు సహయోగులు పెరుగుతూ ఉంటారు. మరి అసభ్యమైన వ్యక్తికి తనవారే పరాయివారవుతారు. జీవిత సాఫల్యంలో వినయము యొక్క అసాధారణ పాత్ర ఉంటుంది.

**4. సువ్యవస్థ** - సువ్యవస్థ యొక్క తాత్పర్యము, తన సమయం, శ్రమ, మనోయోగము, జీవనక్రమము, శరీరము, సామర్థ్యము మొదలైన అన్ని సంబంధిత క్రియాకలాపాలను సరిగ్గా నియోగించుట. వాటిని ఏవిధంగా జాగ్రత్తగా సరిగ్గా ఉపయోగించ గలగాలి అంటే అస్తవ్యస్థత నుంచి తప్పించుకుని చాలా అధిక సమయం వరకు వాటి ద్వారా సముచిత లాభం పొందగలగాలి. ఈ ప్రక్రియ స్వభావంలో సువ్యవస్థా దృష్టి ఉంటేనే జరుగుతుంది. లోక వ్యవహారంలో ఇది అన్నింటికంటే పెద్ద సద్గుణము. ఎవరికైతే జాగ్రత్త చేయుట, సునియోజితంగా ఉంచుట వస్తుందో వారిని గుణవంతులుగా లెక్కించవచ్చని తెలుసుకోవాలి. అటువంటివారి గొప్పదనమును అందరూ మన్నిస్తారు. సునియోజనవే సౌందర్యము, దానినే కళాకౌశలము అని కూడా అనాలి. మేనేజర్, గవర్నర్, సూపర్‌వైజర్ వంటి ప్రతిష్ఠాత్మక పదవులు వారికే లభిస్తాయి. అటువంటివారు కేవలం తమనే కాక తమ పరిజనమును కూడా సువ్యవస్థతో నడుచుటకు, క్రమశిక్షణతో



ఉండుటకు ఒప్పిస్తారు. ప్రగతికి ఇదే ముఖ్యమైన ఆధారము.

**5. సహకారము** - కలిసిమెలసి పనిచేయుట, ఇచ్చిపుచ్చుకొను ఉపక్రమము ఏర్పడుటలో తెలివితేటలు, ఉపయోగించుట. పరివారంలో, వృత్తిలో, లోకవ్యవహారంలో సామంజస్యమును ఏర్పరచి వుంచగలుగుట, ఉదారతతో నిండిన సహకారభావనను తన అన్ని క్రియాకలాపములలో సునియోజితంగా ఉంచగలిగినప్పుడే వీలవుతుంది. ఏకాకీతనంతో పీడింపబడేవారు సమాజానికి దూరంగా, ఉపేక్షించబడి ఉండవలసి వస్తుంది మరియు రసహీనత, నిరాశల మధ్య రోజులు గడుపుతారు. బదులుగా సంకీర్ణ స్వార్థపరత్వంలో పట్టుబడినవారు, కఠినమైన ప్రకృతి కలవారైనందున వారికి స్నేహము, సహయోగము, గౌరవము పొందే అవకాశమే లభించదు.

గొప్ప కార్యములు సామూహిక శక్తి ద్వారానే సంపన్నమవ గలవు. దైవశక్తుల సంయోగము వలనే దుర్గయొక్క పుట్టుక అనే కథ సర్వవిదితమే. సంకీర్ణస్వార్థపరత్వము యొక్క స్థానంలో ఉదార సహకార భావన యొక్క ప్రవృత్తి మేల్కొలిపి, అటువంటి అభ్యాస మేర్పరచుటద్వారా సంఘశక్తి జాగృతమౌతుంది. నేర్పుగల కార్యకర్త అయినప్పటికీ సహకార భావన లోపం వలన ఏ సంస్థా అభివృద్ధి చెందలేదు మరియు ఏ పరిశ్రమ అభివృద్ధి చెందలేదు.

దుర్గుణాలను వదిలివేసి వాటికి బదులుగా సదాశయం యొక్క రీతి-నీతులను ఆచరించగలిగితే, మానవీయ గరిమకు అనుగుణంగా మర్యాదను పాటించగలిగితే మరియు నవ్వుతూ,

నవ్విస్తూ పైకిలేస్తూ లేవనెత్తుతూవుంటే జీవితము యొక్క రహస్యము అవగతమవుతుందని తెలుసుకోవాలి. ఇటువంటివారే ధన్యులవుతూ తమ సమయాన్ని, కుటుంబమును మరియు వాతావరణమును ధన్యము చేస్తారు. వ్యవహారిక ధర్మధారణ యొక్క రక్షణ ఈమాత్రపు పరిమిత సద్గుణాలను క్రియా కలాపముల అంగముగా చేయగలిగినా కూడా సాధ్యపడుతుంది.

ఈ సద్గుణములను తన దృష్టికోణము, స్వభావము మరియు అభ్యాసములలో అంతర్లీనము చేయుటకు అన్నింటికంటే మంచి అవకాశము పరివారము, పరిజనము మధ్య లభిస్తుంది. గృహము యొక్క ఆవశ్యకమైన కార్యములు పరివారవ, పరిజనుల యొక్క సదస్యులు కలిసి సహయోగపూర్వకంగా పూర్తిచేయగలిగితే, ఉత్సాహమును ప్రశంసించి, ఉపేక్షను తిరస్కరించినట్లయితే, ఈమాత్రము స్వల్ప పరివర్తన ద్వారానే పరివారంలోని ప్రతి సదస్యునికి సంస్కారు డయ్యే అవకాశము లభించగలదు. పరివార సంస్థయే నరరత్నాల గని కాగలదు. కుటుంబములో సద్గుణముల నభ్యసించేవారికి లోకవ్యవహారంలో అడుగడుగునా వినయం చూపిస్తూ బదులుగా ఉత్సాహముతో నిండిన ఉపలబ్ధుల యొక్క సంపూర్ణ లాభమును సహజంగానే పొందుట ఏ మాత్రం కష్టం కాదు.

### ఉన్నత మానసికతకు నాలుగు సూత్రములు

కార్యకలాపములలో ధర్మధారణ మరియు సేవాసాధన పైన పేర్కొన్న సద్గుణములను జీవితంలో అవలంబించుట వలన



సాధ్యపడుతుంది. ఇదికాక రెండవ క్షేత్రము మానసికతకు చెందినది మిగిలిపోతుంది. అందులో నడవడిక మరియు భావనాత్మకమైన విశేషతలను కలుపగలిగితే ఇహపరలోకముల రెండింటినీ సమున్నత స్థాయికి చేర్చగలము. నాలుగు వేదములు, నాలుగు ధర్మములు , నాలుగు కర్మలు, నాలుగు దివ్య వరములు, అని వేటిని అంటామో ఆ నాలుగు మానసిక విశేషతలను, 1.ఇంగితజ్ఞానము ఉండుట 2. నిజాయితీ 3. బాధ్యత 4. సాహసము అనే పేర్లతో పిలుస్తారు.

**తెలివితేటలు లేక ఇంగితజ్ఞానము** యొక్క అర్థము, తాత్కాలిక ఆకర్షణపై సంయమనం కలిగివుండుట, అంకుశమును ప్రయోగించుట మరియు దూరదృష్టి, చిరస్థాయి, పరిణితుల, ప్రతిక్రియల స్వరూపమును అర్థము చేసుకుని తదనుగుణంగా నిర్ణయించుట, ప్రయత్నించుట చేయాలి. రుచులయందు గల తీవ్రమైన కోరికతో తినగూడని వాటిని తింటారు. మరియు కాముకత యొక్క ఉన్మాదంలో శరీరమును మరియు మస్తిష్కమును డొల్లగా చేసుకుంటారు. దూరదృష్టిలేని ఇతర పనులు ఇటువంటి దుష్పరిణామములనే ఉత్పన్నం చేస్తాయి. వాటి యొక్క ప్రేరణ వల్లనే జనము అనాచారమును అవలంబిస్తారు. కుకర్మలు చేస్తారు మరియు తిట్లను సహిస్తారు. దూరదృష్టిలేని కారణంగానే జనము చేపలవలె సామన్య ప్రలోభములపై లోభంతో అతి విలువైన జీవితమును కోల్పోతారు. ఇంగితజ్ఞానం సహాయపడుతుంటే ఇంద్రియసంయమం,

సమయసంయమం, అర్థసంయమముల నవలంబిస్తూ జీవన సంపదను అస్తవ్యస్థం చేసివేసే ఆ దోషాలను నిరోధించవచ్చును.

**నిజాయితీ**గా వ్యవహరించడమే తేలిక. నమ్మకద్రోహము చేయుటలో అనేక మోసములు సృష్టించి మరియు మోసపూరిత వ్యవహారములు అవలంబించవలసి ఉంటుంది. గుర్తుంచుకొన దగిన సత్యమేమిటంటే నిజాయితీ ఆధారంగానే ఏ వ్యక్తి అయినా ప్రామాణికతను పొంది విశ్వాసపాత్రుడు కాగలుగుతాడు. అటువంటి వారికే ప్రజల యొక్క సహకారము మరియు గౌరవము లభించే అవకాశము లభిస్తుంది.

శ్రేష్ఠమైన అభ్యుదయం కొరకు ఈమాత్రం ఆధారము చాలు. తరువాత జరుగవలసినది సులభంగానే జరిగిపోతుంది. నమ్మకద్రోహు లెవరంటే తమపైన ఉన్న నమ్మకం కోల్పోయిన వారు మరియు ఎవరి స్నేహం లభించగలుగుతూ ఉంటుందో వారిని అన్యమనస్కులుగను మరియు విరోధులుగా తయారు చేసుకున్నవారు. నమ్మకద్రోహి అయిన వ్యక్తి కూడా నమ్మకమైన నౌకరును నియమించుకోవాలనుకుంటాడు. దీనివలన తెలిసేదేమంటే నిజాయితీ యొక్క సామర్థ్య మెంతో గొప్పదని. ప్రతిష్ఠ మరియు ప్రతిభ చివరివరకూ సంపూర్ణంగావుండేవారిలో ప్రతివొక్కరూ నిజాయితీగల పద్ధతులను నిజమైన మనస్సుతో అవలంబించారు. మోసకారుల నమ్మకద్రోహమయితే ఒక్కసారిమాత్రమే ఉపయోగపడుతుంది.

మూడవ భావ పక్షము **జవాబుదారీ, బాధ్యత**. ప్రతి వ్యక్తీ శరీర



రక్షణ, కుటుంబవ్యవస్థ, సమాజనిష్ఠ, క్రమశిక్షణను కాపాడుట వంటి కర్తవ్యములచే బంధించబడి ఉన్నాడు. బాధ్యతలను నిర్వర్తించుట ద్వారానే శౌర్యము వికసిస్తుంది, విశ్వాసం కలుగుతుంది. విశ్వసనీయత ఆధారంపైనే వ్యవస్థ ననుసరించి వ్యక్తులకు బాగా మహత్వపూర్ణమైన బాధ్యతలు అప్పగించబడతాయి. ప్రగతి యొక్క ఉన్నతశిఖరం పైకి చేరే మంచి యోగం నెట్టుకుంటూ వస్తుంది. ప్రజలు వారిని ఆసక్తితో ఆహ్వానించి శిరస్సుపై పెట్టుకుంటారు. బాధ్యతకలవారి యొక్క వ్యక్తిత్వమే పరీక్షకు నిలబడుతుంది. వారే గొప్ప పరాక్రమము చూపించగలరు.

నాలుగవ ఆధ్యాత్మిక సంపద **పరాక్రమము**. ధైర్యం నిండిన సాహసం, నిర్భీతితో నిండిన పురుషార్థపరాయణత, నీతి - నిష్ఠతో అవిచ్ఛిన్నంగా కలిసివున్న ఆపదలతో నిండిన మార్గంలోనే పయనించగలుగుట. దోషములు, సంఘర్షణలు లేకుండా పోవు. సంఘర్షణ కొరకు సాహసమును అవలంబించుట అనివార్యమౌతుంది. పిఱికివాడు, పిసినిగొట్టు, భయస్థుడు, దీనుడు, హీనుడు ఇందువలననే తరచుగా తనపైన దాడిచేసే వారిని, పీడించేవారిని నెత్తికెక్కించుకుంటారు. కారణం వారిలో అవినీతికి ముందు తలవంచకుండా ఉండే ధైర్యం ఉండదు. అణిగి ఉంటూ తప్పించుకొనుట, ఎలా వచ్చిన కష్టమును అలా జాగుచేసే విధానము ఎవరు అవలంబిస్తారో వారు ఎవరిద్వారా నైనా గాని, ఎక్కడైనా గాని, పీడించబడి అణిచి వేయబడతారు. ఇటువంటివారే

దుష్టత్వము ముందు తలవంచి ముక్కు నేలకురాయుట చూస్తాము. ఇంత చేసినా వారు సురక్షితముగా ఉండలేరు. సాహసవంతులను వదిలి పిఱికివాళ్ళపైనే దుర్మార్గుల దాడి వేయిరెట్లు ఎక్కువగా ఉంటుందని అందరికీ తెలుసు. కష్టములను దాటుతూ ప్రగతిపథంలో ముందుకు సాగుటకు సాహసము మాత్రమే ఎటువంటి తోడు అంటే దానిని తోడుగా ఉంచుకొని మనిషి ఏకాకిగానైనా దుర్గమము అనిపించే మార్గముపై ముందుకు సాగుటకు మరియు లక్ష్యము వరకు చేరుటలో సమర్థుడు కాగలడు.

పంచశీలములు మరియు నాలుగు వర్చస్సులు, ఈ తొమ్మిది సంఖ్యలు యుగధర్మమునకు అనుగుణ్యమైనవి. సూర్య మండలము యొక్క గ్రహములు తొమ్మిది, నవ రత్నములు మరియు రిద్ధి -సిద్ధులు కూడా తొమ్మిది. ఈ తొమ్మిది గుణముల నుండి ఎవరు ఎన్నింటిని ఎంత నిష్పత్తిలో అవలంబించగలరో వారు అంతే గొప్ప భగవద్భక్తులుగా మరియు ధర్మాత్ములుగా చెప్పబడుతారు. వీటిని యోగాభ్యాసం మరియు తపోసాధన అని చెప్పడము అతిశయోక్తి కాదు.

ధర్మము మరియు కర్మలను అవలంబించి ఆచరించబడే ఉత్కృష్ట ఆదర్శవాదమే స్వర్గం వంటి సంతోషంతో నిండిన మనస్సు మరియు జీవన్ముక్తి వంటి తృప్తి, తుష్టి, శాంతిని అప్పటికప్పుడే ప్రసాదిస్తుంది.వాటికొరకు ఎక్కువ కాలం ఎదురు చూడవలసిన పనిలేదు. వదంతులను అనుసరించి చనిపోయిన తరువాతనే



ముక్తి ప్రాప్తించగలుగుతుంది కాని, కల్పనలలో తేలిపోకుండా క్రిందికి వచ్చి వ్యవహారిక ధర్మ కర్మలలో తొమ్మిది సూత్రముల ఉత్కృష్టతలను కలిగి ఉంటే సజీవంగా స్వర్గీయ అనుభూతులు ముక్తి స్థాయికి చెందిన దివ్యానుభూతులను ప్రతి ఘడియ రసాస్వాదన చేస్తూ ఉండవచ్చును. ఇంతేకాదు ఈ రెండూకాక మూడవ లాభము కూడా లభిస్తుంది. సిద్ధుల చమత్కారములు కూడా చేతికందుతాయి. సఫలతలు పరుగెత్తుకుంటూ వచ్చి మనస్వీల చరణాల మీద వాలుతాయి.

## సునిశ్చితమైన రాజమార్గమును అవలంబించండి

దేవతల పూజ అర్చనల కొరకు పంచోపచార, షోడశోపచారముల పేరుతో పిలువబడే కర్మకాండలు భక్తులు ప్రయోగిస్తుంటారు. వీటికి బదులుగా ఏమి లభించినదనేదానికి వివరణ వారే ఇవ్వగలరు. కాని పై సాధనలను నిశ్చయంగా నవవిధ భక్తి స్థానంలో ఉపయోగించి వాటి ఆధారంగా ప్రత్యక్ష మరియు పరోక్ష క్షేత్రములలో గొప్ప లాభములను సహజంగా మరియు తేలికగా పొందవచ్చు.

రాజమార్గంలో ప్రయాణము చేయువాడు దారి తప్పడు. లక్ష్యరహితంగా కుప్పిగంతులు వేస్తూ పురుషార్థము చేయకుండా చాలా పొందాలనే కోరిక గలవారు ముళ్ళపొదల్లో ఇరుక్కుంటారు. ఇంద్రుని వంటి వర్చస్సు మరియు కుబేరుని వంటి వైభవం ఎక్కడనుంచైనా ఎత్తుకొనొచ్చే మానసికత జనాన్ని వ్యాకుల

పరుస్తుంది. ఇటువంటి వ్యక్తులే సాధన ద్వారా సిద్ధులు అనే సిద్ధాంతమును కళంకపరుస్తారు. తొమ్మిది గుణముల తొమ్మిది సూత్రములున్న యజ్ఞోపవీత ధారణ విధానము ఈ సంకేతములపై ధ్యానము కేంద్రీకరించుటకు నిర్మించబడినది. పంచతత్త్వములతో తయారైన, రక్తమాంసములు, ఎముకల వంటి పదార్థములతో అంగ ప్రత్యంగములను కలిపి ఏర్పడిన ఈ మానవ శరీరము తొమ్మిది లక్షల విలువైన హారముతో అలంకరించవలె నంటే ఈ తొమ్మిది గుణములను - గుణ, కర్మ, స్వభావములో లోతుగా దింపుకోవాలి. వాటిని క్రియాకలాపాలలో, అలవాట్లలో భాగముగా చేయుటకు ప్రాణాధికంగా ప్రయత్నం చేయాలి.

ఇది ఎటువంటి కాయకల్పమంటే దీనికొరకు ఎవరైనా బాహ్య ధన్వంతరిని ప్రార్థించవలసిన పనిలేదు. ఇది చ్యవనఋషి వంటి పునర్యవ్వనము పొందగల యోగము. దీనికొరకు అశ్వనీకుమారుల అనుగ్రహం ఏమాత్రము అవసరం లేదు. ఇది మొత్తము ఉదాత్తీకరణ యొక్క పశువును దేవతగా మార్చగల గొప్ప ఉపలబ్ధి. దీనికి "ద్విజత్వము" అనే ఇంకొక పేరు ఉన్నది. ఇందులో ఆకృతి కాక ప్రకృతి మాత్రమే మారుతుంది. మనిషి ఏవిధమైన, ఎటువంటి స్థితిలో ఉన్నా ఆ క్షేత్రంలో వరిష్ఠత యొక్క సహజలాభం కలుగుతుంది.

ధర్మధారణను విభిన్న సంప్రదాయములు మరియు మత మతాంతరములు వేరువేరు సంఖ్యలలో లెక్కించినవి అంతేగాక



స్వరూపము మరియు ప్రయోగము తమ తమ నమ్మకములకు అనుగుణ్యంగా తెలియజెప్పాయి, కాని నేటి స్థితిలో అనేక పాదుగుల నుండి పిండబడిన పాలను కలిపి ఒకే కవ్వంతో చిలికి ఒకే ఆకారము, ఒకే పేరు గల వెన్నను వెలికితీయుట ఉపయోగకరము, ఆవశ్యకము అని భావించబడుచున్నప్పుడు పైన చెప్పిన తొమ్మిది రత్నములతో పొదిగిన హారమును సర్వప్రియ మరియు సర్వమాన్య ఆభూషణము అని రూఢిపరచవచ్చును.

మిఠాయి-మిఠాయి అని వల్లెవేస్తూ మరియు వాటి స్వరూపం, రుచిని అలంకారికంగా వర్ణిస్తూవుంటే నోరు తీపిగాదు, కడుపూ నిండదు. దాని రసాస్వాదన చేయుట మరియు ప్రయోజనాన్ని పొందుటకు ఒకే మార్గ మున్నది, దేనిగురించి భావనామయమైన చర్చ చేయబడుచున్నదో దానిని తిని జీర్ణము చేసుకొనవలెను. ధారణ చేయబడేదే ధర్మమము. ఆ ఆవశ్యకతను పూర్తిచేయుట కొరకు కథా ప్రవచనములను చెప్తూ, వింటూ వుండుట వలన ఏమీ ఉపయోగము ఉండజాలదు. ఏ ప్రక్రియ యొక్క మాహాత్మ్యం చెప్పి వినిపించబడుచున్నదో దానిని వ్యవహారములలో దించగలిగినపుడే పని జరుగుతుంది. వ్యాయామం చేయకుండానే ఎవరైనా వస్తాదు కాగలరా? ఇదేవిధముగా ధర్మంయొక్క తత్త్వమును వ్యవహారిక జీవన చర్యలలో అంతర్భాగము చేయుట మినహా మరో మార్గము లేదు.

## 3. కర్మకాండలు భావసంవేదనలతో కలవాలి

భగవంతుని ఎవరూ చూడలేదు మరియు ఆయన సర్వవ్యాపి, నిరాకారుడైన కారణంగా చూచే వస్తువు కాదు. ఆయన ప్రతీకగా ప్రతిమ తయారుచేయబడుటకు కారణము ఏమనగా మానవ కళేబరంలో ఉత్కృష్టతకు సంబంధించిన భావ - శ్రద్ధలను ఈ మాధ్యమం ద్వారా జోడించి పరబ్రహ్మము యొక్క ప్రత్యేకతలను మననం చేసుకొనుట సాధారణమైనవారికి వీలగుట కొరకే. రాష్ట్రీయ పతాకంలో దేశభక్తి యొక్క భావశ్రద్ధలను జోడించి దానిని గర్వంతో, గౌరవంతో ఎగురవేసి సముచిత మర్యాద చూపించబడుతుంది. అదేవిధంగా సర్వవ్యాపి, న్యాయనిష్ఠాశక్తిని ప్రతిమలో ఆపాదించి, భావశ్రదనీఈలను ఆ స్థాయికి పెరుగునట్లు చేయబడుతుంది. ఈవిధంగా అతను సత్ప్రవృత్తుల సమూహమైన పరబ్రహ్మతో జోడించబడి యోగ్యుడిగా తయారుకాగలడు.

భగవంతుని దర్శించుకోవాలని ఉవ్విళ్ళూరుతున్న అర్జునుడు, కాకభుశుండి, యశోద, కౌసల్య మొదలైనవారి సాకారదర్శనము యొక్క ఆసక్తి అలాగేవుంటే వారికి తత్త్వజ్ఞానము యొక్క ప్రకాశ ప్రేరణ ఈ విశాల విశ్వమే-విరాట్‌బ్రహ్మయొక్క ప్రతీక అని తెలియజేసింది. విశ్వరూపదర్శనము వివరిస్తూ గీతాచార్యుడు విశ్వవ్యాపీ ఉత్కృష్టతే ఉపాసన చేయదగిన ఈశ్వరసత్తా లని తెలిపాడు. ఆయనను సమస్త విశ్వబ్రహ్మాండం యొక్క నియామక సూత్ర సంచాలకుడని తెలుసుకోవాలి. ఆయనను క్రమశిక్షణ, సంతులనము, సునియోజనము మొదలైనవాటి రూపమని వైజ్ఞానికదృష్టితో తెలుసుకొనవచ్చును. ఆయన యొక్క



అనుభూతి భావశ్రద్ధల రూపంలో మాత్రమే కలుగుతుంది. తన్మయత్వం చెంది తద్రూపంగా కాగలిగితేనే ఆయనను పొందగలము.

అగ్నితో కలిసి ఏకాత్మత చెందడానికి ఇంధనం ఆత్మ సమర్పణ చేయవలసి ఉంటుంది మరియు తన స్వతంత్ర అస్తిత్వమును రద్దుచేసుకొని తదనుగుణంగా అయ్యే సాహసం సమకూర్చుకొనవలసి ఉంటుంది. భగవంతుడు మరియు జీవుని కలయిక ఇదే ప్రక్రియ. కాలువ నదిలో కలవాలి. నీరు పాలతో కలిసిపోయి అటువంటి రుచినే ధారణ చేయవలసి ఉంటుంది. భార్యాభర్తలు ఇటువంటి సమర్పణ మానసికస్థితిని అవలంబించి ద్వైతం నుండి అద్వైతస్థితికి చేరుతారు. మనిషి కూడా ఎప్పుడు దైవత్వసంపదను కలిగివుంటాడో అప్పుడు దేవుడుగా తయారవుతాడు మరియు ఎప్పుడు అతనిలో పరమాత్మ వంటి వ్యాపకత కలిసిపోతుందో అప్పుడు ఆత్మయొక్క స్థితి పరమాత్మవలె అవుతుంది. అతనిలో చాలా పరివర్తనములు చేయగలిగే అలౌకికత వస్తుంది. ఋషులు మరియు సిద్ధపురుషులకు ఇదే ఆధారంపై మంచి పేరు, గౌరవము ఇవ్వబడుతుంది.

### ప్రతీక పూజ యొక్క తత్త్వదర్శనము (జ్ఞానము)

వేరువేరు మతములు మతాంతరములకు అనుగుణంగా విభిన్న విధములైన పూజ- పద్ధతులు, క్షేత్రం లేక సాంప్రదాయాల్లో ఆచరణలో చూడగలము. వాటన్నింటి వెనుకనున్న ఒకే నిజం మరియు రహస్యం ఏమిటంటే తనని తాను సంస్కరించుకుని సువ్యవస్థితముగా తయారగుట. ఇదే భగవంతునికి చేసే ఒకే పూజ, ఉపాసన మరియు అభ్యర్థన. విశ్వవ్యవస్థలో నిరంతరం లగ్నమై ఉన్న పరమేశ్వరునకు

ఇంతమంది భక్తుల ప్రార్థనలను విని చిత్రవిచిత్రమైన కానుకలను స్వీకరించుటలో సమయము గడుపునంత తీరికలేదు. అభ్యర్థనలనేవి తమను తాము ఉత్కృష్టత మార్గములో పయనించుటకు స్వయం సంకేత రూపంలో నిర్మించబడ్డాయి.

భగవంతునిపై ఎవరియొక్క పొగడ్త లేక నిందల యొక్క ప్రభావం ఉండదు. పూజారి నిత్యం ప్రశంసలను వినిపిస్తుంటాడు మరియు నాస్తికుడు వేలాది తిట్లు వినిపిస్తుంటాడు. ఈ వ్యర్థ ప్రలాపముల ప్రభావము ఆయనపై ఉండదు. దీనంగా వేడుకొన్నా, ప్రార్థించినా సెలక్షన్‌బోర్డు ఎవరినీ అధికారిగా నియమించదు. స్కాలర్‌షిప్ పొందుటకు మంచి మార్కులు సంపాదించి పోటీలో గెలుచుట తప్ప వేరే ఏవిధంగా కూడా పని జరుగదు. భగవంతుడికి కూడా సునిశ్చితమైన విధానము ఉన్నది. భగవంతుని ప్రసన్నత ఒకే కేంద్రబిందువు వద్ద కేంద్రీకృతమై ఉంటుంది. అదేమిటంటే ఆయనయొక్క విశ్వవుద్యానవనమును సుందరము, సమున్నతముగా తయారుచేయుటకు ఎంత సమర్పించారు. ఉపాసనాత్మక కర్మకాండలు ఈ సునిశ్చిత వ్యవస్థను తెలుసుకుని - అంగీకరించి ఆచరించుటకు చేయబడతాయి. కర్మకాండలు ఏదో మొక్కుబడిగా పూర్తి చేసి భగవంతుని ఆదేశము, క్రమశిక్షణను తిరస్కరిస్తూవుంటే ఇది కేవలం బాలక్రీడ అని అనుకోవాలి. దానివల్ల ఎవరికీ ఏవిధమైన మేలూ జరుగదు.

దైవపూజకు సంబంధించిన కర్మకాండలను ప్రతీకోపాసన అంటారు. దాని తాత్పర్యం సంకేతములను ఆధారము చేసుకొని క్రియాకలాపములను నిర్ధారణ చేయుట. దైవం యొక్క ప్రతిమ ఒక



పూర్ణమానవుని ఊహ, ఆ ప్రతిమను ఉపాసించేవారు కూడా ఎట్టి పరిస్థితిలోనైనా సర్వాంగసుందరం మరియు నవ యువకులకు ఉండే మానసికస్థితిలో తయారైవుండాలి. దేవతలు మాతృశక్తికి ప్రతీకలు. యువతి మరియు సౌందర్యవతి అయి ఉన్నాకూడా వారిని చెడు దృష్టితో చూడరాదు. బదులుగా పవిత్రత యొక్క గౌరవమును పెంపొందింపజేసుకుంటూ వారికి శ్రద్ధతో నమస్కరించాలి. స్త్రీల యెడల ప్రతివొక్క సాధకుని యొక్క భావములు ఈ స్థాయిలో నిర్మించబడి అభివృద్ధిచెందాలి.

పూజ-అర్ఘ్యంలో జలం, అక్షతలు, చందనం, ధూపం, దీపం, నైవేద్యం మొదలైనవి సేకరించి ఉంచబడుతాయి. దాని తాత్పర్య మేమంటే వాటిని గురించిన సంకేతములను గుర్తుంచుకొని తమ పద్ధతులను నిర్ధారణ చేసుకోవాలి. జలము యొక్క అర్థం- చల్లదనము. మనం శాంతంగా, సౌమ్యంగా మరియు సంతులితంగా ఉండాలి. ధూపం వెనుక ఉన్న దిశానిర్దేశ మేమంటే మనము వాతావరణమును సత్ప్రవృత్తులతో నింపి సుగంధితం చేయాలి. దీపంయొక్క గుర్తు ఏమనగా జ్ఞానం యొక్క ప్రకాశమును వ్యాపింపచేయుటకు మనము మన సాధనలు, శక్తులను సమర్పించుటకు తయారుగా ఉండాలి. చందన మనగా సమీపంగా ఉండేవారిని మన మాదిరిగానే సుగంధితం చేయాలి. మోసము, వత్తిడి కలుగచేసే వికట పరిస్థిలున్నప్పుడు కూడా ఆనందించి, ఆనందమును కలుగజేసే స్వభావమును వదల రాదు. పుష్పము లనగా నవ్వుతూ, నవ్విస్తూ, ఆడుతూ, ఆడిస్తూ వుండే స్వభావమును అలవరచుకోవాలి. అక్షతల అర్థమేమనగా తన ఆదాయంలో ఒక భాగము

దివ్యప్రయోజనాల కొరకు నియోగించుటలో అచంచల నిష్ఠ కలిగివుండుట, ఉదారంగా ఉండగలుగుట మొదలైనవి. భగవంతునికి ఈ వస్తువులతో అవసరం ఉంటుందని కాదు. ఈ ప్రతీక సమర్పణల ద్వారా మనము దైవత్వమును పొందుటకు వ్యక్తిత్వమును పాత్రతతో సుసజ్జితము చేసుకునేవిధంగా మనకు మనమే సుశిక్షితుల మౌతున్నాము.

గార్డు ఎఱుపు మరియు పచ్చని జండాలను చూపుతాడు. రంగులలో ఏమీవుండదు కానీ జండాలను చూపగానే ఆగిపోవుట మరియు సాగిపోవుటకు సంకేతము లభిస్తుంది. దానిని అర్థము చేసుకొని పనిచేయుటలోనే రైలు వ్యవస్థ నిర్మించబడినది. ఉపాసనకు సంబంధించిన క్రియాకృత్యాలలో భగవంతుని సంతోషపరచుట, బుజ్జగించుట వల్ల ఏమీ పొందలేము. పాత్రతను నిరూపించుకోకుండా, పురుషార్థము నవలంబించకుండా మనస్సు కోరిన కోరికలు కొద్దిగా కూడా నెరవేరవు. సాధారణంగా ప్రజలు భ్రమలోనే మునిగివుంటారు. విత్తనములు చల్లి నీరు పోయకుండా కేవలం ప్రార్థన, బ్రతిమాలుట వల్ల పంట చేతికి రాదు.

### ఉపాసన - ధ్యానము - ధారణ యొక్క స్వరూపము మరియు మర్మము

పూజావిధానంలో ప్రజ్ఞాపరివార పరిజనులు సాధారణంగా తమ తమ ఇష్టము మరియు వీలుని బట్టి జపం, ధ్యానము మరియు ప్రాణాయామముల నాచరిస్తారు. ఈ మూడింటి యొక్క ప్రాణ ప్రవాహం వరముగా అవతరించుటకు ఈ మూడింటి వెనుక అవిచ్ఛిన్నంగా కలిసివుండే ప్రేరణలను అవలంబించాలి.



నామజపం యొక్క తాత్పర్య మేమి టంటే ఏ పరమేశ్వరుని, ఆయన నియమములను సాధారణంగా మర్చిపోతుంటామో, పలుమార్లు స్మృతిపటలంపై ముద్రించుకుని మరచిపోయే తప్పిదము చేయకుండుట. సురదుర్లభమైన మానవ జీవితము యొక్క గొప్పతనము దానితో కలిసున్న స్రష్ట యొక్క ఆకాంక్షను అర్థము చేసుకుని ఆచరించే మానసికస్థితి కలిగుండుటకు నిత్యం ప్రయత్నం చేయుటయే నామ జపము యొక్క మహత్వము మరియు మాహాత్మ్యం. సబ్బుతో రుద్దితే శరీరం మరియు బట్టలుకూడా శుభ్రపడతాయి. రుద్ది రంగు అద్దితే గుర్తులు పడుటకు మరియు మెరియుటకు అవకాశం కలుగుతుంది. జపం చేసేవారు తమ వ్యక్తిత్వమును ఈ ఆధారం పైనే వికసింపచేసుకోవాలి.

ఎవరిని ధ్యానం చేస్తామో వారిని లక్ష్యంగా పెట్టుకొని తద్రూపంగా తయారగుటకు ప్రయత్నం చేయబడుతుంది. రాముడు, కృష్ణుడు, శివుడు మొదలైనవారి ధ్యానధారణ యొక్క ప్రయోజనము ఇదియే అనగా ఆ స్థాయి గొప్పతనముతో మనం ఓతప్రోతమవ్వాలి. పరిజనులు తరచుగా గాయత్రీమంత్ర జపం మరియు ఉదయించే సూర్యుణ్ణి ధ్యానం చేస్తారు. గాయత్రీ అనగా సామూహిక వివేకశీలత. ఈ ప్రక్రియతో ప్రేరేపించబడుటయే గాయత్రీ జపము. సూర్యుని యొక్క రెండు ప్రత్యేకతలు సుపరిచితమే ఒకటి ఊర్జా, రెండు ఆభా. మనము ఊర్జావంతులము అనగా జ్ఞాన రూప ప్రకాశము నుండి ఎల్లవేళల ప్రగతిశీలతను, సత్ప్రవృత్తులను వ్యాపింపచేయాలి. స్వయంగా ప్రకాశించండి. ఇతరులను ప్రకాశింపచేయండి. వెచ్చదనము మరియు

కాంతి యొక్క ఆభా జీవితంలోని ప్రతిక్షణంలో, ప్రతి కణములో పడుగుపేకలవలే కలిసిపోవాలి. ఇదే సూర్యధ్యానం వలన ముఖ్యప్రయోజనము. ధ్యాన సమయంలో శరీరంలో ఓజస్సు, మస్తిష్కములో తేజస్సు మరియు అంతఃకరణంలో వర్చస్సుయొక్క అవిచ్ఛిన్న వర్షం కురుస్తున్న భావన చేయ బడుతుంది. ఈ ప్రక్రియను కల్పన-జల్పన అని అనుకుని వదలి వేయరాదు. బదులుగా తదనుగుణంగా తన్ని తాను నిర్మించుకునే ప్రయత్నం కూడా ప్రాణములను పణంగా పెట్టి చేయాలి.

ప్రాణాయామంలో ముక్కు ద్వారా బ్రహ్మాండంలో వ్యాపించి ఉన్న ప్రాణతత్త్వమును లాగుట, ధారణ చేయుట మరియు లోపల దాగి వున్న అశుభమును చిమ్మివేసే భావన చేయబడుతుంది. ప్రపంచములో మంచి-చెడూ రెండూ ఉన్నాయి కానీ మనకొరకు దివ్యత్వం పొందుట మాత్రము తగినట్లు అనుకోవాలి. శ్రేష్ఠము, ఉత్కృష్ఠము అయినదానినే పట్టుకుని, మనలో ప్రతిష్ఠించుకొనే ప్రయత్నం చేయాలి. నిరంతరం విరక్తుడు, దుర్బలుడు పిఱికివానిగా ఉండవలదు. బదులుగా తమలో మరియు తమ పరిసరాల్లో ప్రాణచైతన్య ముప్పొంగి వ్యాపింప చేయుటలో లగ్నమయ్యే విధంగా శక్తివంతులుగా తయారవ్వండి.

జపము, ధ్యానము మరియు ప్రాణాయామ క్రియ- ప్రక్రియలను సాధకులు చాలాకాలం నుండి ఆచరిస్తూ వస్తున్నారు. ఏమైనా సందేహములుంటే దగ్గరలో ఉన్న ఎవరైనా తెలిసినవారిని అడిగి ఆ లోపమును పూరించుకొనవచ్చును. తన వీలునుబట్టి సమయం మరియు కృత్యములలో అవసరమైన మార్పులు కూడా చేసుకొనవచ్చును. కానీ,



ఈ విషయం మర్చిపోకూడదు, కర్మకాండల వెనుక ఆత్మవికాసము మరియు సమాజము యొక్క అభివృద్ధికి చెందిన ఏ సూచనలు నిండివున్నాయో వాటిని ముఖ్యమైనవిగా భావించాలి. కర్మకాండను గ్రుడ్డిగా అనుసరించుట కాక ప్రేరణతో నిండిన మానసిక స్థితిని సమున్నతము - సుసంస్కృతము చేయాలి.

సాధనతోపాటు చలామణిలో నున్న ఒక విషయ మేమిటంటే గురువారంనాడు తేలికగా ఉపవాసం చేయాలి. బ్రహ్మచర్యము పాటించాలి. రెండింటి వెనుక సంయమన సాధన యొక్క జ్ఞానము కలిసివున్నది. ఇంద్రియసంయమం, సమయ సంయమం, అర్థసంయమం మరియు విచార సంయమమునకు సంబంధించిన ప్రక్రియ పెంచి, ఫలించి పుష్పింప జేస్తే ఆ పైన చెప్పిన నాలుగు సంయమములపై పట్టు చాలా గట్టి చేస్తూ సాధకులను నిజమైన అర్థములో తపస్విగా తయారుచేసే స్థితివరకు నెట్టుకొని వెళ్తుంది. ఓజస్వీ, తేజస్వీ, మనస్వీగా తయారయ్యే త్రివిధ లక్ష్యం ప్రాప్తించుట కొరకు చేయు ప్రయత్నశీలురనే నిజమైన అర్థంలో తపస్వి అంటారు. తపము యొక్క దివ్యశక్తి సామర్థ్యంవలన ఆధ్యాత్మిక క్షేత్రం లోని ప్రతి అనుయాయి బాగుగా పరిచితం మరియు ప్రభావితం అవ్వాలి.

స్నానము, భోజనము, నిద్ర, మలవిసర్జన వంటి నిత్యకృత్యముల వలె ఉపాసన-ఆరాధన కొరకు కూడా నిత్యము కొంత సమయం ఉండాలి, ఆ విధంగా జీవిత లక్ష్యమును హృదయంగమం చేసుకొనుటలో మరపు లేక నిర్లక్ష్యము ఉత్పన్నము కాకూడదు. ప్రాతఃకాలమున కళ్ళు తెరిచిన వెంటనే క్రొత్త జన్మ జన్మించినట్లు భావించాలి మరియు ఈరోజులో

వున్న అవధిని ఒక జీవితమని భావిస్తూ దినచర్యలో సమయం, శ్రమ, చింతన మరియు వ్యవహారములలో అధికమైన ఉత్కృష్టత ఉండునట్లుగా తయారుచేయాలి. ప్రాతఃకాలమున తయారై దానికి అనుగుణంగా ఆరోజును గడపాలి. అందులో ఏ విధమైన నిర్లక్ష్యం తడబాటు ఉండే అవకాశము ఉండరాదు. ఇదేవిధంగా రాత్రి నిద్రపోయే సమయంలో ఒకరోజు జీవితంలో అంతమైపోయి నట్లు భావిస్తూ ఆరోజున చేసిన క్రియాకలాపములను ఎంత కఠినముగా సమీక్షించుకోవాలంటే జరిగిన పొరపాట్లుకు రెండవరోజు ప్రాయశ్చిత్తం చేసుకొనగలగాలి మరియు తరువాతి రోజు అధికమైన సత్కర్మతో అధికమైన నిజాయితీ కలిగిన ఆరంభము అవలంబించగలగాలి.

దానము, పుణ్యము, తీర్థయాత్ర, పరమార్థము వంటి ధర్మకార్యములకొరకు అంతరంగములో తేలికైన లేక తీవ్రమైన ఉల్లాసం ఉంటుంది. దీనిని కూడా భగవంతుని సంకేతము లేక సలహాగా భావించి అవలంబించుటలో ఎంతో కొంత ప్రయత్నం చేయాలి. సమయమున కనుగుణంగా వీటన్నింటి సమన్వయం వివేక విస్తార ప్రక్రియలో కేంద్రీకృతమవుతుంది. జ్ఞానయజ్ఞం, విచారక్రాంతి లేక లోకమానస సంస్కరణ, సత్ప్రవృత్తి సంవర్ధన మొదలైన పేర్లతో వీటినే ప్రతిపాదించారు. దీనినే సమయం యొక్క పిలుపు, విశ్వాత్మ యొక్క కేక అని కూడా అంటారు. భ్రష్ట చింతన మరియు దుష్ట ఆచరణే లెక్కలేనన్ని సమస్యలను మరియు సంకటముల సమూహమును నిలబెట్టాయి. వీటిన్నింటియొక్క నివారణ, నిరాకరణ ఒకే ఉపాయ ఉపచారంతో సంభవమౌతుంది. అది దూరదృష్టికల వివేకశీలతను జన మానసంలో పెంపొందించే ప్రయత్నం



చేయుట. చింతన, నడవడిక మరియు వ్యవహారములో ఉత్కృష్టత యొక్క అభివృద్ధి, అంతఃకరణములో భావసంవేదన మేల్కొలుపుట ద్వారానే సాధ్యమవగలుగుతుంది. ఇదే మన కాలం యొక్క యుగధర్మము. ఎవరైనా దీనిని మహాకాలుని సవాలు లేక దివ్యశక్తి యొక్క భావపూర్ణ ఆహ్వానము అనికూడా అనవచ్చు.

**ప్రస్తుతము అనుపమ యోగ లాభములను పొందండి**

ఈ ప్రయోజనములను వ్యక్తి ఏ మానసికస్థితిలో, ఎలాంటి పరిస్థితులలో చెయ్యాలి? దీనికి వ్యావహారిక మార్గదర్శనము పొందటానికి శాంతికుంజ్‌లో నిరంతరము నడిచే 9 రోజుల సాధనాసత్రాలలో సంవత్సరమునకు ఒకసారిగాని లేకపోతే కనీసము 2 సంవత్సరముల కొకసారిగాని హరిద్వార్ వెళ్ళే ప్రణాళిక వేసుకోవాలి. ఈ పనికి బ్యాటరీచార్జ్ చేసుకోవడము లేదా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా క్రొత్త వెలుగు, క్రొత్త మార్గదర్శనము లభించడము వంటి సుయోగము పొందవచ్చు. ఆత్మపరిష్కారానికి ఈ విద్య వుపయోగపడుతుందని నిర్ధారించ బడినది.

ఎవరికి దేవాలయాలు, ధర్మశాలలు, అన్నదానసత్రాలు, చలివేంద్రాలు లాంటి పరమార్థ ప్రయోజనములను నడపాలనే కోరిక వుంటుందో వారికొరకు అత్యంత దూరదృష్టితో నిండిన వెనువెంటనే సత్పరిణామములు వుత్పన్నము చేసే ఏవిధంగా చూచినా ఉపయుక్త మనిపించే ఒకే ఒక పరమార్థము 'చలజ్ఞాన మందిరము'లు. వీటిని నిర్మించే ప్రయత్నాలు చేయాలి. 'జ్ఞానరథ్' రూపంలో దీని చర్చ సాధారణముగా జరుగుతూనే వుంటుంది.

సైకిల్‌మీదగాని, నాలుగుచక్రాలబండిమీదగాని, మందిరాకృతిలో తోపుడుబండిగా కనిపించే దీనిలో టేప్‌రికార్డర్లు, లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలి. దానిని ఎక్కడికంటే అక్కడకు తీసుకెళ్ళవచ్చు. అక్కడే సంగీతసమ్మేళనమూ మరియు ప్రాణవంతమైన ధర్మప్రవచనముల శృంఖల నడుస్తుంది. అప్పుడు రహదారి చివరలో సభ వంటి ఉత్సవములూ, ప్రభాతభేరివంటి ఉత్సాహపూరితమైన వాతావరణము ఏర్పడుతుంది. ఇందులోనే 21 వ శతాబ్దికి సంబంధించిన ప్రేరణతో నిండిన యుగసాహిత్యాన్ని చౌకగా లభించేవాటిని ఇందులో వుంచాలి. వీటిలో కొన్ని పుస్తకాలను ఉచితంగా చదువుకొని మరల తిరిగిచ్చే ప్రక్రియను అమలుచెయ్యాలి. కొనుక్కోదల్చుకొన్నవారికి అమ్మే ఏర్పాటుకూడా చేయబడుతుంది.

ఈవిధంగా నడిచే జ్ఞానమందిర నిర్మాణానికి ఒక తులం బంగారానికి చెల్లించే మూల్యము సరిపోతుంది. దీనికి ఒకరుగాని, కొంతమంది కలిసిగానీ చేయవచ్చును.

సహాయనిరాకరణోద్యమం రోజులలో కాంగ్రేస్‌లోని గొప్పగొప్ప నాయకులు ఖాదీ ప్రచారానికి ఈ తోపుడుబండ్లలోనే వెళ్లేవారు మరియు వారి దగ్గరకు వచ్చినవారందరికీ ఎంతో ఉత్సాహంతో ఈ వుద్దేశ్యాన్ని అర్థమయ్యేటట్లు వివరిస్తూ పూర్తి ఉత్సాహంతో ఈ ఖాదీ వుద్యమాన్ని ప్రచారం చేసేవారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా 'చలజ్ఞానమందిర్' స్వయంగా నడపడంవలన విశేష పర్వదినాలలో భగవానుని రథములలాగే భక్తులకు ఏ పుణ్యఫలము లభిస్తుందో అదే ఇక్కడా లభిస్తుంది. ఈ మిషను ఇదివరకే 2400 ల కంటే ఎక్కువగానే



ప్రజ్ఞాపీఠాలను నిర్మించివున్నది. ఇప్పుడు దానికంటే ఎన్నోరెట్లు అధికంగా చలప్రజ్ఞామందిరాలను తయారుచేసే ప్రణాళిక వున్నది. దీనిని గ్రామాలలో, వీధులలో నవజాగరణ కలిగించే యుగపరివర్తన శంఖనాద స్థాయిలో ఉద్ఘోషణగా అర్థము చేసుకోవాలి.

భగవానునికి అనునయముతో విన్నవించుకునే కోరికలతో నిండిన పూజార్చనలు చిరకాలంనుండే జరుగుతూ వస్తున్నాయి. ఇప్పుడు ఈరోజులలో విశేషమైన ఆవశ్యకత ఏమిటంటే ఆపదతో కూడిన పరిస్థితులలో భగవానుని పిలుపుమీద ధ్యానముంచి మన కోరికలు వదలి మహాకాలుని ఆమంత్రణ మీద వారు సూచించిన మార్గములో నడువవలసి వస్తుంది. హనుమంతుడు, అర్జునుడు, వివేకానందుడు, వినోభా, ప్రతాప్, చంద్రగుప్తుడు వంటివారు ఏ పూజలు, అర్చనలు చేశారు. ఈ విషయములో సర్వులకు తెలిసిన దేమిటంటే ఆ దివ్యచేతన ఆహ్వానాన్ని విని తదనురూపంగా కార్యక్రమాలలో లీనమైనారు. ఈ విషయములో ఇంతకంటే ఏమీ చెప్పలేము. బహుశా వారి పూజలు, ఉపాసనల ఆవశ్యకతను వారి ఇష్టదేవత స్వయంగా పూర్తిచేసి వుండవచ్చు. మరియు అభీష్ట వరదానాలతో ఈ నిజమైన సాధకుని సంతృప్తిపరచి వుండవచ్చు. మనమూ వారిని అనుసరిద్దాము. దీనివలన కొంచెంగూడా హాని జరుగనే జరుగదు.

ఈరోజులలో దివ్యచేతన సేవాభావము గల సజ్జన సముదాయాన్ని అధికంగా విస్తృతం చేసే పనులలో నిమగ్నమై యున్నది. ఈ యుగపు మత్స్యావతారము తన శరీరాన్ని విశ్వవ్యాప్తం చేయాలని వ్యాకులపాటుతో నున్నది. మనము ఆ మహత్తర ప్రణాళికలో భాగస్వాములమౌదాము

మరియు మన కోరికలు, ఉపాసనలు, పూజలు, వరదానాలమీద అంకుశాన్ని వుంచుదాము.

ఇది చదివిన పాఠకులు ఉద్ధరింపబడి విచారశీలదృష్టితో చూస్తూ అపేక్షించబడినట్లుగానే అధిక పరిష్కృతవంతులై వారు ఒకటినుండి ఐదు, 5 నుండి 25, 25 నుండి 125 వంటి ప్రక్రియను అలవర్చుకొని నలుగురిని వెతుక్కొని వారిని తమ ప్రయోజనాలలో సహభాగులుగా తయారుచేసుకొని యుగపంచాయతనాన్ని నిర్మించాలి. సమయదానము మరియు అంశదానము ఇవ్వడం వంటి పనులను అలవర్చుకోవటానికి ఒక్క పనే చేయవలసినది. దీనికొరకు ఎన్నో కార్యక్రమా లున్నాయి. వాటిలో కొన్నింటిని తమ కోరిక ననుసరించి తీసుకొనవచ్చు. ఆత్మపరిష్కారము, సత్ప్రవృత్తి సంవర్ధన కాకుండా ఈరోజులలో ఏ పుణ్యప్రక్రియ నైనా ఉత్సాహంతో సొంతము చేసుకోవచ్చు. అదే ఒకటినుండి ఐదు అనే నీతిని అలవర్చుకొని సమస్త విశ్వానికి నూతన జీవితం యొక్క విచారధారతో అనుప్రాణితము చేయాలి. ఈ క్రమంలోనే తమ జీవితం యొక్క అసాధారణ పరిష్కారము మరియు వికాసం కూడా సునిశ్చితరూపంతో జరుగవచ్చు.

జీవన సాధన యొక్క బంగారు సూత్రములు

మహాపూర్ణాహుతి పుస్తకమాల - 7

## జీవన సాధన యొక్క బంగారు సూత్రములు

మూల్యము : 4/-

ప్రకాశకులు : హిందీ: యుగనిర్మాణయోజన,
గాయత్రీ తపోభూమి, మథుర

ప్రకాశకులు మరియు ప్రతులకు :

**గాయత్రి చేతనా కేంద్రము**

అశ్విని హౌస్ దగ్గర, హెచ్.పి.రోడ్, మూసాపేట్, హైదరాబాద్-500018.

ఫోన్స్ : 040-23700722, 32986922, 09392506888
E-mail : hyderabad.ap.in@awgp.org, info@aswini.com

## క్రాంతిధర్మీ సాహిత్యము యొక్క 20 పుస్తకములు

1. ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 1 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్1)
2. ఇరవైఒకటవ శతాబ్ది - ఉజ్వలభవిష్యత్ - 2 (ఇక్కీస్వీసదీ బనామ్ ఉజ్వలభవిష్య్-భాగ్2)
3. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 1 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్1)
4. యుగేచ్ఛ - ప్రతిభా పరిష్కారము - 2 (యుగ్ కీ మాంగ్ ప్రతిభాపరిష్కార్-భాగ్2)
5. సత్యయుగ పునరాగమనము (సత్‌యుగ్ కీ వాపసీ)
6. పరివర్తన యొక్క గొప్ప క్షణములు (పరివర్తన్ కే మహాన్ క్షణ్)
7. జీవన సాధన యొక్క స్వర్ణిమసూత్రములు (జీవన్ సాధనాకే స్వర్ణిమ్ సూత్ర్)
8. ప్రతిభల కొరకు మహాకాలుని ఆహ్వానము (మహాకాల్ కా ప్రతిభావోం కా ఆమంత్రణ్)
9. ప్రజ్ఞావతారము యొక్క విస్తారప్రక్రియ (ప్రజ్ఞావతార్ కీ విస్తార్ ప్రక్రియా)
10. నవసృజనము కొరకు మహాకాలుని ఏర్పాట్లు (నవసృజన్ కే నిమిత్త్ మహాకాల్ కీ తైయారీ)
11. నేటి సమస్యలకు రేపటి సమాధానము (సమస్యాయే ఆజ్ కీ సమాధాన్ కల్ కీ)
12. మనఃస్థితి మారితే పరిస్థితులు మారతాయి (మనఃస్థితి బదలే తో పరిస్థితి బదలే)
13. ప్రఖరప్రజ్ఞ - స్రష్ట యొక్క పరమ అనుగ్రహము (స్రష్టా కా పరమ్ ప్రసాద్ ప్రఖర్ ప్రజ్ఞా)
14. ఆద్యశక్తి గాయత్రి యొక్క సమర్ధసాధన (ఆద్యశక్తి గాయత్రీ కీ సమర్ధ్ సాధనా)
15. శిక్షే కాదు విద్య కూడా (శిక్షా హీ నహీ విద్యా భీ)
16. సంజీవనీ విద్య యొక్క విస్తరణ (సంజీవనీ విద్యా కా విస్తార్)
17. భావసంవేదనల గంగోత్రి (భావ్ సంవేదనాఓం కీ గంగోత్రీ)
18. మహిళా జాగృతి అభియానము (మహిలా జాగృతి అభియాన్)
19. జీవన దేవతా సాధన - ఆరాధన (జీవన్ దేవతా కీ సాధనా - ఆరాధనా)
20. సమయదానమే యుగధర్మము (సమయదాన్ హీ యుగ్ ధర్మ్)